షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152


# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 336 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 22 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 336 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 22 October 2024 PAGES : 8 PRICE : 5/-


## భారత రాజ్యాంగ నిర్మాణంలో సెక్యులరిజం కూడా భాగమే



- రాజ్యాంగ పీఠికలో ఉన్న సోషలిస్టు, సెక్యులర్ పదాలను పాశ్చాత్య దేశాల కోణంలో చూడాల్సిన అవసరం లేదు
- సామ్యవాదం అంటే అందరికీ అవకాశం ఇవ్వడమే అని
- సమానత్వం అన్న భావన ఉంటుంది
- లౌకికవాదం, సామ్యవాదం పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంను ఆశ్రయించిన ఎంపీ సుబ్రమణియం స్వామి

## అయోధ్య వివాద పరిష్కారం కోసం దేవుడ్ని ప్రార్థించా..





- జస్టిస్ చంద్రచూడ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- విశ్వాసం ఉంటే దేవుడు మార్గాన్ని చూపిస్తాడు
- తరుచూ కేసులు వస్తుంటాయి
- కానీ కొన్ని పరిష్కారం చూపలేనంత క్లిష్టంగా ఉంటాయి

## దేశానికి రోల్ మోడల్ గా ఏపీ పోలీస్ శాఖను

# తీర్చిదిద్దుతాం

- విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు అండగా ఉంటాం
- పోలీసుల ప్రజల హృదయాల్లో త్యాగధనులు
- విజయవాడలో ఘనంగా పోలీసుల అమరవీరుల దినోత్సవం
- ప్రగతి సాధించాలంటే పోలీసులే కీలకం
- పోలీసుల సంక్షేమానికి ప్రతి ఏడాది 20 కోట్లు కేటాయిస్తాం
- సీఎం చంద్రబాబు




**అమరావతి**

దేశంలోనే ఏపీ పోలీసులు రోల్ మోడల్ గా ఉండేందుకు తీర్చిదిద్దుతామని ప్రణాళిక బద్ధంగా పోలీసు వ్యవస్థను పటిష్టం చేస్తామని అమరులైన పోలీసు కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని విధి నిర్వహణలో చాలా మంది పోలీసులు ప్రాణాలు విడిచి ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా నిలిచారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్నింటికంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని చెప్పారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఫ్యాక్షనిజం, రౌడీల ఆట కట్టించారు. శాంతిభద్రతలను కాపాడటంలో - మిగతా3లో



## నా తరపున మృతుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ప్రకటిస్తున్నా

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో డయేరియా మరణాలు
- జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించిన పవన్
- విచారణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్ నియామకం
- నివేదిక వచ్చాక ప్రభుత్వ పరిహారంపై ప్రకటన ఉంటుందని వెల్లడి

2



## పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను వేగవంతం చేస్తారా?

- చేతులు జోడించి డీజీపీని అభ్యర్థించిన సీఎం నితీశ్
- పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను వేగవంతం చేయాలి
- పోలీస్ శాఖలో మహిళల సంఖ్యను 35 శాతానికి పెంచాలి
- శాంతిభద్రతల పరిస్థితిపై ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో హోం శాఖ కార్యదర్శి, డీజీపీని కోరిన సీఎం నితీష్ కుమార్

## సొంత కొడుకై ఉండి జగన్ ఈ పథకాన్ని నీరుగార్చారు

- వైఎస్సార్ ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం తెచ్చారన్న షర్మిల
- జగన్ రూ.3,500 కోట్లు పెండింగ్ లో పెట్టాడని ఆరోపణ
- ఆ నిధులను చంద్రబాబు విడుదల చేయాలంటూ షర్మిల డిమాండ్




## అసెంబ్లీ సమావేశాలకు జగన్‌ను ఆహ్వానిస్తున్నా

- అనకాపల్లి జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం
- హాజరైన ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- నర్సీపట్నంకు 100 రోజుల్లో రూ.40 కోట్లు తీసుకువచ్చానని వెల్లడి
- నాకు నమస్కారం పెట్టాల్సి వస్తుందనే.. జగన్ అసెంబ్లీకి రావట్లేదు..
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు



**అనకాపల్లి**

ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నేడు అనకాపల్లి జిల్లాలో 'పల్లె పండుగ' పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొన్నారు. నాతవరం మండలం పెద్దగొలుగుండపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో అయ్యన్న పాత్రుడు రూ. 1.4 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాలకు రావాలని జగన్ ను ఆహ్వానిస్తున్నానని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో ఇద్దరం ముచ్చటించు కుందాం అని పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు - మిగతా3లో




## గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్

- నలుగురు నక్సల్స్ హతం
- పోలీస్ సీ60 కమెండో టీమ్, సీఆర్‌పీఎఫ్ బృందం ఈ ఆపరేషన్
- కొప్రి అడవుల్లో నక్సలైట్లు సంచరిస్తున్నట్లు పోలీసులకు ఇంటెలిజెన్స్ సమాచారం

# బడ్జెట్ ఎప్పుడు

- ఆదాయ, వ్యయ అంచనాలు ప్రతి ఏడాది మార్చిలోనే అసెంబ్లీలో పెడతారు.
- కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరిలోనే ఆ పని చేస్తుంది.
- రాష్ట్రానికి వచ్చే గ్రాంట్లు, ఇతర వివరాలు చూసుకుని పద్దు రెడీ చేసుకుంటారు
- ఎన్నికల కారణంగా జగన్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ పెట్టింది
- అధికారంలోకి వచ్చిన టీడీపీ నాలుగు నెలలైనా ఆర్థిక పరిస్థితిపై పూర్తి సమాచారం తెలియడం లేదని ఇంకా బడ్జెట్ పెట్టలేదు




**విజయవాడ**

ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ, వ్యయ అంచనాలు ప్రతి ఏడాది మార్చిలోనే అసెంబ్లీలో పెడతారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరిలోనే ఆ పని చేస్తుంది. అందులో రాష్ట్రానికి వచ్చే గ్రాంట్లు, ఇతర వివరాలు చూసుకుని పద్దు రెడీ చేసుకుంటారు. ఆంధ్రప్రదేశ్ ఈ ఏడాది బడ్జెట్ లేకుండానే నడిచిపోతోంది. ఎన్నికల కారణంగా జగన్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ పెట్టింది. అధికారంలోకి వచ్చిన టీడీపీ నాలుగు నెలలైనా ఆర్థిక పరిస్థితిపై పూర్తి సమాచారం తెలియడం లేదని ఇంకా బడ్జెట్ పెట్టలేదు. దీనిపై వైఎస్ఆర్సీపీ విమర్శలు - మిగతా3లో

# దేశానికి రోల్ మోడల్ గా ఏపీ పోలీస్ శాఖను తీర్చిదిద్దుతాం

-మొదటిపేజీ తరువాయి

ఏమాత్రం రాజీలేదు. పోలీసుల సంక్షేమం మా ప్రభుత్వం బాధ్యత. పటిష్ఠ యంత్రాంగంగా తయారు చేయడం మా కర్తవ్యం. రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చాం. వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించాం. ఏపీ పోలీసు అంటే దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దాలని ముందుకెళ్లాం. 2014%–%2019 మధ్య రూ.600 కోట్లు ఖర్చు చేశాం. కొత్తగా వాహనాల కోసం రూ.150కోట్లు వెచ్చించాం. పోలీసు కార్యాలయాల మరమ్మతులు, నిర్వహణకు రూ.60కోట్లు ఖర్చుపెట్టాం. రూ.27కోట్లతో ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేశాం. పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు కేటాయించాం. సర్వే రాళ్లపై బొమ్మలకు తగలేసి..సీసీ కెమెరాలకు రూ.700కోట్లు ఇవ్వలేకపోయారు. సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు దీటైన పోలీసు వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. విశాఖపట్నంలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశాం. కేంద్రం ఎప్పటికప్పుడు పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు ముందుకొస్తోంది. ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాం. దిశ పేరుతో వాహనాలకు రూ.16కోట్లు, కమ్యూనికేషన్ పరికరాల కోసం రూ.20కోట్లు పెండింగ్ పెడితే వాటినీ చెల్లించాం. తప్పు చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకునే వ్యవస్థ అవసరం. గత ప్రభుత్వం కక్ష సాధింపులే పనిగా పెట్టుకుంది. రాగద్వేషాలకు అతీతంగా పనిచేసేదే పోలీసు వ్యవస్థ. సర్వే రాళ్లపై బొమ్మ కోసం రూ.700 కోట్లు తగలేసిన వ్యక్తి జగన్. సీసీ కెమెరాల కోసం మాత్రం రూ.700 కోట్లు ఇవ్వలేకపోయారు. నేరాల తీరు మారుతోంది.. పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలి" అని చంద్రబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ ద్వారకా తిరుమలరావు, మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో పోలీసుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పోలీసుల సంక్షేమానికి ప్రతి ఏడాది 20 కోట్లు కేటాయించడం పట్ల పోలీస్ శాఖ తరఫున ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతున్నామని ద్వారకా తిరుమలరావు అన్నారు రాష్ట్రంలో పోలీస్ శాఖను మరింత పటిష్టం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా పోలీసులు ఉన్నారనే ధైర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ద్వారకా తిరుమల రావు అన్నారు హోం మంత్రి అనిత మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా తోడుగా ఉంటామని అన్నారు విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు




సీనియర్ ఐపీఎస్ లు రవిశంకర్ అయ్యర్ రవి ప్రకాష్ శ్రీకాంత్ అతుల్ సింగ్ మనీష్ కుమార్ సింహ అమ్మి రెడ్డి అశోక్ కుమార్ రవి కృష్ణ త్రిపాఠి తిరుమలేశ్వర్ రెడ్డి డిసిపి విజయవాడ సిటీ కి చెందిన పోలీస్ అధికారులు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఇంకా రైతు సాయుధ పోరాటం గుర్తులు

**శ్రీకాకుళం :** నాటి నక్జల్ బరి, గిరిజన సాయుధభూపోరాటం నుంచి నేటి మావోయిస్టు పార్టీ వరకు సీక్కోలు జిల్లా పేరు మార్మోగుతోంది. ఉద్యమాల ఖిల్లా సిక్కోలు జిల్లా అంటు చరిత్రలో నిలుస్తోంది. నాడు భూ స్వాములు పెత్తనం, వైద్య, విద్య,రహదార్లులేక నానా అవస్థలు పడడంతో ఉద్యమం 1960 లో మొదలైంది. ఇది రాను రాను సాయుధ భూపోరాటంగా మారింది. అమరులైన కామ్రేడ్స్ వెంపటాపు సత్యం, ఆదిబట్ల కైలాసంతో ప్రారంభమై ఉద్దానం ప్రాంతానికిచెందిన పంచాది కృష్ణ మూర్తి, తామాడ గణపతిలు సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారు. వారికి సుబ్బారావు పాణిగ్రాహి, చాగంటి భాస్కర రావు, మల్లికార్జున, పంచాది నిర్మల, సరస్వతి అంకమ్మలు ఇలా అనేక మంది జిల్లా కు చెందిన వారే ఈ ఉద్యమానికి నాయకత్వం వహించారు. 1968 సంవత్సరం నవంబర్ 25న నూతన విప్లవ పంథా నాయకుడు వెస్ట్ బెంగాల్ కు చెందిన కామ్రేడ్ చారు మజుందార్ పిలుపు మేరకు శ్రీకాకుళం సాయుధ పోరాటం ప్రారంభమైందని చెప్పుకుంటుంటారు. ఈ ఉద్యమ నాయకుల్లో పంచాది కృష్ణమూర్తి, తామాడ గణపతి,నిర్మల తదితరులు 1969 మే 27న ఎన్ కౌంటర్ అయ్యారు. ఆ ఎన్ కౌంటర్ లో ఆరుగురు కామ్రేడ్స్ పంచాది కృష్ణ మూర్తి, తామాడ చినబాబు, బైనపల్లి పాపారావు, దున్న గోపాల్ రావు, రామచంద్ర ప్రధానో, నిరంజన్ సాహు, శృంగవరపు నర్సింహ మూర్తి అమరులయ్యారు. ఇది తొలిభూటకపు ఎన్ కౌంటర్ గా అప్పటి నక్జబరి పార్టీ ప్రకటించింది. ఈ అమరులైన వారిలో పలాస మండలం బొడ్డపాడుకు చెందిన పంచాది కృష్ణమూర్తి వంటి ముఖ్యనేతలున్నారు. అప్పటినుంచి బొడ్డపాడుకు ప్రత్యేకత సంతరించుకుంది. ఉవ్వెత్తి ఎగిసిపడిన శ్రీకాకుళం సాయుధపోరాటం దేశవ్యాప్తంగా సంతరించుకుంది. శ్రీకాకుళ పోరాటం వెనకడుగు వేసినా శ్రీకాకుళం నిప్పురవ్వలు దేశం నలుమూలలా వెదజల్లి రైతాంగ ఉద్యమాలను సృష్టిస్తున్న శ్రీకాకుళ సాయుధ పోరాటానికి విప్లవ జేజేలు పలికారు. ఓ వైపు ఉద్యమం కొనసాగిస్తునే మరో వైపు విద్యాభివృద్ధి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి బొడ్డపాడులో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో ఉద్దానం ప్రాంతానికి చెందిన వారే మావోపార్టీలో పనిచేసిన వారున్నారు. బొడ్డపాడులో కూడ గతంలో మావో పార్టీలో పనిచేసి జైలు జీవితాన్ని అనుభవించిన వారున్నారు. ఉద్యమాలు పేరు చెప్పిన వెంటనే ప్రధానంగా గుర్తొచ్చేది శ్రీకాకుళం జిల్లా ఉద్యమం అలాంటి ఉద్యమం ఈరోజు చాలా



నీరుగారిపోయింది అప్పుడు ఉన్న నేతలు లేరు ఎంతో పేరు ప్రత్యర్థులు కందిన మావోయిస్టులుగా ఈ ప్రాంతం పేరు ప్రఖ్యాతలు తీసుకొని వచ్చింది వాళ్ళు గుర్తులుగానే నేటికీ కొన్ని స్థూపాలు విగ్రహాలను కూడా ఇక్కడ స్థాపించారు. ఇప్పటికి కూడ భూస్వామ్య వ్యవస్థపై పోరాడుతునే ఉంటారు. బొడ్డపాడు గ్రామమంటే నిరంతరం పోలీసులు నిఘా పెట్టే రోజులే అధికమని చెప్పాలి. ఈ సందర్భంగానే బొడ్డపాడులో తొలుత గ్రంధాలయాన్ని కూడ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఆ గ్రామంలో పంచాది కృష్ణమూర్తి , చారుమజూందర్ వంటి అగ్రనేతలు విగ్రహాలున్నాయి. ఆ గ్రామాన్ని సందర్శిస్తే ఉద్యమకారులు, రచయతులు, మాజీ మావో సభ్యులుకనపిస్తారు. శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధపోరాట గత స్మృతులను నెమరు వేసుకుంటును ఉంటారు. అమరుల బంధుమిత్రుల కమిటీ ఏర్పాటు చేసారు. రాష్ట్ర కార్య దర్శి పద్మకుమారి మాట్లాడుతూ శ్రీకాకుళ ఉద్యమం లో పంచాది నిర్మల వంటి ఎంతో మంది మహిళలు పాల్గొని నేటి మహిళాలోకానికి ఆదర్శమయ్యారని, ఇప్పుడు కూడా మావోయిస్టు ఉద్యమంలో మహిళల పాత్ర ఎక్కువగానే ఉందన్నారు. అమరుల బంధు మిత్రుల కమిటీ రాష్ట్ర నాయకులు జోగి కోదండరావు మాట్లాడుతూ సరిగ్గా ఇదే రోజున 1969 మే 27న నిరాయుధులైన పంచాది కృష్ణమూర్తి, తామాడ చిన బాబు, బైనపల్లి పాపారావు, దున్న గోపాలరావు, రామ చంద్ర ప్రదానో, నిరంజన్, శృంగవరపు నరి సింహులును పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్గా చిత్రీకరించారని ఆప్రాంతీయులు వర్ధంతి సభలో వెల్లడిస్తుంటారు.ఉద్యమం కోసం ప్రజల రక్షణ కోసం ఏదో సాధిద్దామని ఇందులోకి వచ్చాము పోరాటాలు వైపు వెళ్లి కొన్ని దళాల్లో పనిచేసే వచ్చాము కానీ ప్రజల్లో మాత్రం ఎటువంటి మార్పు లేదు భూస్వాములు చేసే ఆగడాలు ఎన్ని అన్ని కాదు దళితులపై నేటికీ ఎన్నో అవమానాలు కూడా ఎదుర్కొంటున్నారు. ఇప్పటికీ పోలీసులు మా ప్రాంతానికి వచ్చి నా పేరుతో సహా ఈశ్వరి అనే పేరుతో పోలీస్ స్టేషన్లో రికార్డులు ఉన్నాయి కనుక వాళ్ళు వచ్చి ఎప్పటికప్పుడు నా కోసం సమాచారాలు కూడా తీసుకుంటుంటారు. ప్రజల కోసం పోరాడి చివరకు నాకు సెంటు భూమి గానీ లేకుండా ఉంది నా భర్తను కూడా పోలీసులు కాల్చి చంపారు .. భూస్వాముల నుంచి జరుగుతున్న అరాచకాలు చూడలేక బొడ్డపాడు పలాస నుండి ఎక్కువగా ఈ ప్రాంత ప్రజలు ఉద్యమంలోకి ఎక్కువగా వెళ్లారు ఎంతోమంది పోలీస్ కాలపుల్లో మృతి చెందారు .ఆ తర్వాత ఉద్యమం నుంచి బయటకు వచ్చి నా పిల్లల్ని పోషించుకుంటూ బ్రతుకుతున్నానని మాజీ దళం ఈశ్వరమ్మ చెప్పారు

# చంద్రబాబు, పవన్ కు మోదీ నిర్దేశం..

దేశంలో ఒకే ఒక్క ఎన్నికలు తేవాలన్నది మోడీ టార్గెట్. కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టిన మోడీ.. ఎన్నికల నిర్వహణలో సంస్కరణలు తీసుకురావాలని భావిస్తున్నారు. అందుకు వ్యతిరేక కూటమి అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఎన్డీఏ భాగస్వామి పక్షాలు మాత్రం ఆహ్వానిస్తున్నాయి. మోడీ అనుకున్నట్టు జరిగితే ఏపీలో రాజకీయాలు ఒక్కసారిగా మారనున్నాయిఏపీలో కూటమి నేతల స్వరం మారుతోంది. వారి నోట ఎన్నికల మాట వినిపిస్తోంది.కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలకు సమాయత్తం అవుతున్న వేళ.. ఏపీలో కూటమి పార్టీల నేతలు సైతం అందుకు సిద్ధమవుతున్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చింది. తిరుగులేని విజయం సాధించింది. 175 అసెంబ్లీ సీట్లకు గాను.. ఏకంగా 164 స్థానాలతో సత్తా చాటింది. వైసీపీ 11 స్థానాలకే పరిమితం అయ్యింది. కనీసం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బిజెపి.. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో టిడిపి భాగస్వామి అయింది. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొలువుదీరి నాలుగు నెలలు అవుతోంది. కానీ కేంద్రం మాత్రం ఈసారి జమిలికి సిద్ధపడుతోంది. లోక్సభ తో పాటు అన్నిరాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి అత్యున్నత కమిటీని సైతం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ నివేదికలు కూడా ఇచ్చేసింది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో దీనికి ఆమోదం ముద్ర వేయాలని కేంద్రం భావిస్తోంది. అయితే ఇండియా కూటమి వ్యతిరేకిస్తుండగా.. భాగస్వామ్య పార్టీలుగా ఉన్న టిడిపి ఆహ్వానించింది. చంద్రబాబు సైతం మద్దతు తెలిపారు.అయితే కేంద్ర చర్యలతో ఇప్పుడు ఏపీలో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోతున్నాయి. ముందస్తు ఎన్నికలు వస్తాయని అంచనా వేస్తున్న విపక్ష నేత జగన్ పార్టీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నారు. 2027 ద్వితీయార్థంలో ఎన్నికలు తప్పకుండా వస్తాయని భావిస్తున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న వైసీపీకి ఇది మంచి తరుణం అని భావిస్తున్నారు. మళ్లీ పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందని నమ్మకంగా చెబుతున్నారు. పార్టీ బలోపేతం పై పూర్తి దృష్టి పెట్టారు. నాలుగు నెలల పాలనలో టిడిపి కూటమి సర్కార్ విఫలమైందని ఆరోపిస్తున్నారు.అయితే జమిలి ఎన్నికల విషయంలో చంద్రబాబు కేంద్రపెద్దలకు పూర్తి మద్దతు ప్రకటించారు. హర్యానాలో జరిగిన ఎన్డీఏ



భాగస్వామ్య పార్టీల సమావేశ అనంతరం సైతం ఇదే విషయం చెప్పుకొచ్చారు. నిన్న పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో జరిగిన సమావేశంలో సైతం ముందస్తు ఎన్నికల ప్రస్తావన ఎక్కువగా తీసుకొచ్చారు. ప్రధాని మోదీ గెలుపు ఫార్ములాను ప్రస్తావించారు. గుజరాత్ లో వరుసగా బిజెపి గెలిచిన వైనాన్ని వివరించే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో మూడు పార్టీల కూటమి కొద్దికాలం పాటు ముందుకు సాగితేనే రాష్ట్ర ప్రయోజనాలు సాధ్యమని తేల్చి చెప్పారు. అందుకే మిగతా రెండు పార్టీలతో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అయితే అదే సమయంలో పవన్ సైతం కేంద్ర పెద్దల ఎన్నికల నిర్వహణకు మద్దతు తెలిపారు. ప్రధాని మోదీ ఆయనకు దిశా నిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. మొత్తానికైతే మోదీ సూచనతో చంద్రబాబు, పవన్ రాజకీయ ఆట ప్రారంభించారు. ఎంతవరకు తీసుకెళ్తారో చూడాలి.

## సొంత కొడుకై ఉండి జగన్ ఈ పథకాన్ని నీరుగార్చారు

ఫీజు రీయింబర్స్ మెంట్ అంశంలో మాజీ సీఎం జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మానస పుత్రిక అని, మహానేత హయాంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఒక ప్రతిష్ఠాత్మక పథకం అని వెల్లడించారు. పేద బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపి, ఎంతో మంది ఇంజినీర్లను, డాక్టర్లను తయారుచేసిన గొప్ప పథకం అని షర్మిల అభివర్ణించారు. అయితే, నాడు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని వైఎస్సార్ అద్భుతంగా అమలు చేస్తే... ఆయన సొంత కొడుకై ఉండి జగన్ ఈ పథకాన్ని నీరుగార్చారని విమర్శించారు. జగన్ హయాంలో విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులు రూ.3,500 కోట్లు పెండింగ్ లో పెట్టడం నిజంగా సిగ్గుచేటు అని పేర్కొన్నారు. బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారని, తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేశారని మండిపడ్డారు. దోచుకుని దాచుకోవడం మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై చూపలేదని ధ్వజమెత్తారు. వైఎస్సార్ తన జీవితం మొత్తం మత పిచ్చి బీజేపీని వ్యతిరేకించారని, కానీ అదే బీజేపీకి జగన్ దత్తపుత్రుడు అయ్యారని షర్మిల విమర్శించారు. బీజేపీతో చెట్టాపట్టాలు వేసుకుని తిరిగిన మోదీ వారసుడు జగన్ అని అభివర్ణించారు. అలాంటి వ్యక్తులకు వైఎస్సార్ ఆశయాలు గుర్తుంటాయని అనుకోవడం, వారు వైఎస్సార్ ఆశయాలకు వారసులు అవుతారని అనుకోవడం పొరపాటు అని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తే, నేడు కూటమి ప్రభుత్వం ఆ పథకాన్ని నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ చేసింది మహాపాపమైతే, కూటమి సర్కారు విద్యార్థులకు పెడుతున్నది శాపమని విమర్శించారు. "ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం... బకాయిలు ఎవరు పెట్టినా, వాటిని విడుదల చేయాల్సిన బాధ్యత మీపై ఉంది. వెంటనే నిధులు విడుదల చేయండి... ఫీజు రీయింబర్స్ మెంట్ పథకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ తరఫున స్పష్టం చేస్తున్నాం" అని షర్మిల సోషల్ మీడియాలో స్పందించారు.

## అసెంబ్లీ సమావేశాలకు జగన్ ను ఆహ్వానిస్తున్నా

-మొదటిపేజీ తరువాయి

నవంబర్ 11వ తేదీన మొదలవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశాల్లో పూర్తిస్థాయి బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్నట్లు తెలిపారు. కీలకమైన ఈ సమావేశాలకు జగన్ వస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైఎస్ జగన్ రాక కోసం ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నామని అయ్యన్నపాత్రుడు తెలిపారు. జగన్ అసెంబ్లీకి వస్తే ముచ్చటించుకుంటామని పేర్కొన్నారు. నవంబర్‌లో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఏపీ ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. దీనికోసం అధికారులు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలను నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. ఇక నియోజకవర్గం గురించి మాట్లాడుతూ, నర్సీపట్నంకు 100 రోజుల్లో రూ.40 కోట్లు తీసుకువచ్చానని వెల్లడించారు. నాతవరం మండలానికి భారీగా నిధులు కేటాయించామని, తాండవ గేటు మరమ్మతు పనులు పూర్తి చేయించామని అయ్యన్నపాత్రుడు వివరించారు. పంట సీజన్ ప్రారంభమైన వెంటనే కొత్త గేటు ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. పోలవరంపై తాండవ ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వెల్లడించారు. తాండవ ఎత్తిపోతల పథకం అంచనా వ్యయం రూ.2,900 కోట్లు అని అయ్యన్న పేర్కొన్నారు. తాండవ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు.

అటు, నర్సీపట్నంలో ఇసుక అక్రమ నిల్వలను పట్టుకున్నామని, ఇసుక అక్రమ నిల్వలకు మాజీ ఎమ్మెల్యే బినామీలే కారణమని ఆరోపించారు. ఇసుక అక్రమ నిల్వలకు రూ.18 కోట్ల జరిమానా పడిందని తెలిపారు. గుమ్మడిగొండ, అల్లిపూడిలో ఇసుక తవ్వకాల్లో దోపిడీ జరిగిందని అన్నారు.

## నా తరఫున మృతుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ప్రకటిస్తున్నా

విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో డయేరియా మరణాలు నమోదైన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ గుర్ల గ్రామంలో పర్యటించారు. విజయనగరం జిల్లా కలెక్టరేట్ లో అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో డయేరియా వ్యాప్తిపై విచారణకు సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్ ను నియమించినట్టు వెల్లడించారు. విచారణ తర్వాత ప్రభుత్వం నుంచి పరిహారం ప్రకటిస్తామని తెలిపారు. తన తరఫున మృతుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ప్రకటిస్తున్నానని వివరించారు. గుర్ల గ్రామానికి వెళ్లే చంపావతి నీరు కలుషితమైందని వెల్లడించారు. గత ప్రభుత్వ తప్పిదాలు తమకు వారసత్వంగా వచ్చాయని అన్నారు. గత ప్రభుత్వం కనీసం మంచి నీరు అందించలేకపోయిందని విమర్శించారు.

## బడ్జెట్ ఎప్పుడు...

-మొదటిపేజీ తరువాయి

గుప్పిస్తోంది. జగన్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఓటాన్ అకౌంట్.. టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా పద్దులు నిర్వహిస్తున్నారు. జూన్‌లో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాస్త చక్కదిద్దిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని చెప్పింది. ఓటాన్ అకౌంట్ ద్వారా ఆగస్ట్ నుంచి నవంబర్ వరకు నాలుగు నెలల కోసం రూ.1,29,972.97 కోట్లకు గవర్నర్ అనుమతి తీసుకుంది. ఈ సారి మాత్రం తప్పనిసరిగా బడ్జెట్ ప్రవేశ పెట్టాల్సిందే. అందుకే నవంబర్‌లో ఈ పని పూర్తి చేయాలని అనుకుంటోంది. ఆషామాషీగా బడ్జెట్ ప్రవేశ పెడితే సరిపోదు.. సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయించాల్సి ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలోనే వృద్ధాప్య, ఇతర పెన్షన్ల మొత్తాన్ని పెంచి అమలు చేస్తున్నారు. మిగతా పథకాలకు నిధులు కేటాయించాల్సి ఉంది. మెజార్టీ నిధులు సంక్షేమ పథకాలకే వెచ్చించాల్సి ఉంటుంది. నిధుల సమీకరణ, కేటాయింపుల విషయంలో ఆర్థిక శాఖ అధికారులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో పథకానికి ఎంత ఖర్చు అవుతుందనే లెక్కలు వేస్తున్నారు. గత ప్రభుత్వంలో పూర్తిగా సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారు. దాని వల్ల ఆర్థిక కార్యకలాపాలు మందగించాయి. ఈ బడ్జెట్‌లో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టుకు కూడా ప్రాధాన్యత అంశంగా నిధులు కేటాయించనున్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు, సాయంపైనా స్పష్టత రావడంతో అధికారుల బడ్జెట్ రూపకల్పనలో బిజీగా ఉన్నారు. మరో వైపు వైసీపీ అధినేత జగన్ నాలుగు నెలలు గడిచినా సూపర్ సిక్స్ లేదని.. సూపర్ సెవన్ లేదని అసలు డీబీటీనే అమలు కావడం లేదని అంటున్నారు. తాను ఉన్నట్లయితే ఈ పాటికి రైతు భరోసా, అమ్మఒడి అన్నీ జమ చేసేవాడినని అంటున్నారు. అయితే ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచి బహిరంగసభలు పెట్టి బటన్ నొక్కిన నిధులు కూడా విడుదల చేయలేదని ఆయన మరోసారి వచ్చి ఉన్నట్లయితే ఏపీ దివాలా తీసి ఉండేదని టీడీపీ నేతలు మండి పడుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది.. బడ్జెట్ ప్రవేశ పెడతున్నామని హామీ ఇచ్చిన ప్రతి పథకం అమలు చేస్తామని భరోసా ఇస్తున్నారు.

## నాలుగు నెలల పాలన పై ప్రోగ్రెస్ రిపోర్ట్...

**విజయవాడ :** ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతోంది. ప్రభుత్వం ఏర్పాటు వంద రోజులు దాటుతోంది. గత వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను అధిగమిస్తూ.. సరికొత్త పాలనతో ముందుకు సాగుతున్నారు చంద్రబాబు. ఈ క్రమంలో సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారు. కష్టాల నుంచి ప్రజలను గట్టెక్కించేందుకు తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. చంద్రబాబు అంటే ఒక విజినరీ..చంద్రబాబు అంటే అభివృద్ధికి చిరునామా..చంద్రబాబు అంటే ఒక పక్కా ప్రణాళిక..ఇలా చంద్రబాబు గురించి చాలా రకాలుగా చెప్పుకోవచ్చు.ఒక రాజకీయ పార్టీ నాయకుడికి అనేక పార్శ్యాలు ఉంటాయి.చంద్రబాబులో సైతం అవి వెతకవచ్చు.కానీ ఆయన మాత్రం ఒక పాలనా దక్షుడు.ఈ విషయాన్ని ప్రత్యర్థులే ఒప్పుకుంటారు.24 గంటల్లో 16 గంటలపాటు ప్రజల కోసమే పనిచేసే నాయకుడు చంద్రబాబు. తాను పనిచేయడమే కాదు అందరూ పని చేస్తేన..మంచి ఫలితాలు వస్తాయని భావిస్తారు.ఈ క్రమంలోనే ఆయనకు వ్యతిరేకించిన వారు ఎక్కువయ్యారు. ఆ విషయాన్ని పక్కన పెడితే..ప్రజలు ఎంతో నమ్మకంతో ఈసారి ఆయనను గెలిపించారు.ఈ రాష్ట్రానికి నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు.ఆయన పాలన వంద రోజులు దాటింది. నాలుగు నెలలకు సమీపిస్తోంది. అందుకే చంద్రబాబు నవ పాలన ఎలా ఉందన్న విషయం ఇప్పుడు ఆసక్తిగా మారింది. నాలుగు మాసాల్లో చంద్రబాబు తీసుకున్న కీలక నిర్ణయాల పైన చర్చ సాగుతోంది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# షణ్ముఖ వెలుగు కథనానికి స్పందన

**స్పందించిన సింగరాయకొండ ఎంపీడీవో, ఈఓపిఆర్‌డి**
**రక్షిత మంచినీటి ట్యాంకు చుట్టూ ఆక్రమణలు తొలగించాలని ఆదేశాలు**
**దగ్గరుండి పనులు పూర్తి చేయించిన గ్రామపంచాయతీ కార్యదర్శి**

**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 21)**

మండలంలోని బింగినపల్లి గ్రామ పంచాయతీ నడిబొడ్డున ఉన్నరక్షిత మంచినీటి వాటర్ ట్యాంకి చుట్టూ చెత్తాచెదారం చేరి దుర్వి వాసన వెదజల్లుతున్న విషయాన్ని, అలాగే ట్యాంకి పక్కనే ప్రభుత్వ స్థలంలో చిన్న బడ్డీ కొట్టు పెట్టి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని వ్యాపారం చేసుకుంటున్న విషయం పై షణ్ముఖ వెలుగు దినపత్రికలో సోమవారం ప్రచురించిన "బింగినపల్లి రక్షిత మంచినీటి ట్యాంక్ చుట్టూ ఆక్రమణ" అన్న కథనంపై (తరువాయి 4లో...)



# 'హై టెన్షన్' గుంతలు



**అధ్వాన్నంగా మారిన మంగమ్మ కాలేజి - ఒంగోలు బస్టాండ్ రహదారి ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 21)**

అండర్ గ్రౌండ్ లోని హై టెన్షన్ వైర్ కోసం గత ప్రభుత్వంలో తీసిన గుంతలను పూడ్చకపోవడం తో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. అయితే ఇటీవల కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు చేరడంతో రోడ్ అధ్వాన్నంగా మారింది. మంగమ్మ కాలేజి నుండి ఒంగోలు బస్టాండ్‌కు వస్తున్న ఆర్టీసీ బస్‌లు గాని ఇతర వాహనాలు గానీ ఆ గుంతలో పడి ఇరుక్కు



పోతున్నాయని, వాహనాలు గుంటూరు రోడ్ నుండి అద్దంకి బస్టాండ్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ చేరుకుంటున్నాయి. నీరు నిలవటం వల్ల గుంతలు కనపడక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు, డ్రైవర్లు చెబుతున్నారు. అలాగే భాగ్యనగర్ 4వ లైన్‌లో కూడా ఒంగోలులో కురుస్తున్న (తరువాయి 4లో...)

# పోలీసు అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**విధినిర్వహణలో వారు చేసిన త్యాగాలు, సేవలే పోలీసు శాఖను ఉన్నత స్థానంలో నిలిపాయి**
**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 21)**

విధి నిర్వహణలో, అసాంఘిక శక్తుల చేతిలో అసువులు బాసిన పోలీసు సిబ్బంది సంక్షేమ కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధినిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబ సభ్యులతో సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎస్పీ ప్రతి ఒక పోలీస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలు, సమస్యలు, కుటుంబ స్థితి గతులు, బాగోగులు, ప్రభుత్వం పరంగా అందాల్సిన సౌకర్యాలు (బెనిఫిట్స్), గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే మరణించిన పోలీస్ పిల్లల చదువులు మరియు ఉద్యోగాల గురించి అడిగి తెలుసుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు త్వరితగతిన అందేలా చూస్తామని, వారి పెండింగ్ ఫైల్స్ గురించి అడిగి తెలుసుకొని వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబందిత డిపిఓ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. విధినిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ (తరువాయి 4లో...)



# ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించిన మంత్రి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు**
**దేశ భద్రత, ప్రజా రక్షణకై పోలీసుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయం, నిత్య స్ఫూర్తిదాయకం**
**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 21)**

అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖా మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి, జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి భారతి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, 3వ అదనపు జడ్జి డి రాములు, 7వ అదనపు జడ్జి రాజా వెంకటాద్రి,8 వ అదనపు జడ్జి డి.అమన్ రాజా, డీఎల్‌ఎస్‌ఎం జడ్జి శ్యామ్ బాబు ,ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర 20 సూత్రాలు ప్రోగ్రాం చైర్మన్ లంకా దినకర్, పోలీసు అధికారులు ఘనంగా నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు. పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ ఘనంగా నిర్వహించారు. దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి చెప్పారు. దేశ రక్షణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పనిచేసేలా పోలీసులను వెన్నుతట్టి ప్రోత్సహించి ఈ విధుల నిర్వహణ కోసం పంపిన కుటుంబ సభ్యులకు ప్రత్యేకముగా ఆయన నమస్కరించారు. వ్యక్తిగత జీవితం కంటే దేశ రక్షణకు, ప్రజల రక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ పోలీసులు చేసిన ప్రాణ త్యాగం వెలకట్టలేనిదని మంత్రి గారు అన్నారు. అమరులైన పోలీసుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఎల్లవేళలా అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భముగా అందరికీ నమస్సుమాంజలులు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై, విధినిర్వహణలో అశువులు బాసిన, అమర పోలీసు







సోదరులకు భాష్పాంజలి ఘటిస్తూ యావద్భారత దేశం ఈ రోజు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నదని, 1959 వ సంవత్సరము అక్టోబరు 21వ తేదిన జమ్మూ కాశ్మీర్ లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో సముద్రమట్టానికి ఐదు కిలోమీటర్ల ఎత్తున గల దేశ సరిహద్దు అయిన లడక్ లోని హాట్ స్ప్రింగ్ ప్రాంతములో భారత దేశం పై చైనా దురాక్రమణకు పాల్పడినదని, రక్తాన్ని గడ్డకట్టించే చలిలో దేశరక్షణ కోసం కాపల డ్యూటీ లో వుండి అకస్మాత్తుగా దొంగదెబ్బ తీసిన చైనా ముష్కర సైనికులతో వీరోచిత పోరాటము చేసి 10 మంది జవాన్లు అశువులు బాసారని, వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరము అక్టోబరు 21 న "పోలీసు అమర వీరుల సంస్మరణ దినం" జరుపుకుంటున్నామని, ఇటీవలే భారత ప్రభుత్వము అక్టోబరు 21వ తేదీని "నేషనల్ పోలీస్ డే " గా ప్రకటించిందని తెలిపారు. మన దేశ రక్షణ కొరకై సరిహద్దుల్లో, అహర్నిశలు విధినిర్వహణ చేస్తున్న మిలటరీ జవానులు వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి శత్రువులతో వీరోచితంగా పోరాడుతూ వున్నారని, అదే విధంగా మన సమాజ రక్షణ కొరకు శాంతి భద్రత పరిరక్షణలో మన పోలీసు సోదరులు విధినిర్వహణ చేస్తూ ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం, ఫ్యాక్షనిజం వంటి విచ్ఛిన్నకర శక్తులతో నేరాలకు ఘోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో పోరాడుతూ సమసమాజ నిర్మాణానికి కంకణబద్ధులై అమరులౌతున్నారన్నారు. వారి





యొక్క త్యాగనిరతి నిత్య స్ఫూర్తిదాయకమని, విధినిర్వహణలో భాగంగా పోలీసు శాఖలో పనిచేసే మనందరికి ఉత్తేజాన్ని ఇవ్వాలని, వారు భౌతికంగా మృతి చెందినా, మన హృదయల్లో చిరస్మరణీయులుగా వున్నారని తెలియజేస్తూ ఈ రోజు "నేషనల్ పోలీస్ డే" గా జరుపు కుంటూ వారి బలి దానానికి "సెల్యూట్" చేద్దామన్నారు. సరిహద్దులను కాపాడే సైన్యంతో పోల్చుకుంటే సమాజంలో అంతర్గత శాంతిభద్రతలను కాపాడే పోలీసుల విధినిర్వహణ క్లిష్టంగా, ప్రాణాంతకంగా తయారై పోలీసు ఉద్యోగం కత్తిమీద సాములాగా (తరువాయి 4లో...)

# ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం














తయారయిందనే విషయం మనందరికీ తెలిసిందేనని, అందుకే విధినిర్వహణలో భాగంగా మనము అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చినా వాటిని ఓర్చుకొని సమాజంలో ప్రతిఒక్కరు మనల్ని మెచ్చుకునేలా వ్యవహరిస్తూ ఆడుగు ముందుకు వేయవలసి వుంటుందని, మనదేశంలో ఈ సంవత్సరము శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై విధినిర్వహణలో 216 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారన్నారు. ఆ మృతవీరులకు జోహార్లు తెలియజేస్తూ నివాళులు అర్పించి, నేటి మననిశ్చింత జీవనం వారి అవిశ్రాంత త్యాగఫలం కారణమని అందుకే ఆ అమరులను స్మరించుకుందామన్నారు. అమరులైన సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అమరుల క్రమశిక్షణ, ఆశయాలను మనమందరం ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. గతంలో ప్రకాశం జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు స్వర్గీయ అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ, లేళ్ళ శంకర్ (జూనియర్ కమాండర్, గ్రేహౌండ్స్), మోటా ఆంజనేయులు (జూనియర్ కమాండర్, గ్రేహౌండ్స్) కెవి ప్రశాంతరావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, చప్పిడి వెంకట రత్నం ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్, ఎస్ కె మహమ్మద్ రఫీ కానిస్టేబుల్, ఈ పవన్ కుమార్ కానిస్టేబుల్ లాంటి వారి త్యాగాలను ఎస్పీ కొనియాడారు.

**మరణించిన పోలీస్ కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసు శాఖల ఆర్థిక చేయూత**

ప్రకాశం జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు కుటుంబ సభ్యులతో మంత్రి మాట్లాడి వారికి బహుమతులు అందజేశారు. అలాగే జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తూ దురదృష్టవశాత్తూ మరణించిన యన్.నెమిలి రెడ్డి యొక్క సతీమణి రాధ, జి.శివ ప్రసాద్ యొక్క సతీమణి స్వర్ణ కుమారి, అబ్దుల్ రహీమ్ యొక్క సతీమణి షాహినా, యస్.రవి యొక్క సతీమణి మల్లేశ్వరి యొక్క కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల కార్పస్ ఫండ్ చెక్కులను మంత్రి చేతుల మీదగా అందచేసినారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తముగా ప్రాణాలను కోల్పోయిన 216 మంది పోలీస్ బలగాల సిబ్బంది యొక్క పేర్లులను అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, ఈ కార్యక్రమములో చదివి విన్పించి శ్రద్ధాంజలి ఘటించినారు. అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ అమరవీరుల ర్యాలీలో మంత్రి, జిల్లా జడ్జిగారు, జిల్లా కలెక్టర్ , ఎస్పీ ,,ప్రజాప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి ఆర్.టి.సి బస్టాండ్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో పోలీసులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేసినారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఉప రవాణా శాఖ కమిషనర్ అర్ సుశీల, ఒంగోలు ఆర్డీఓ కె లక్ష్మి ప్రసన్న, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, డాక్టర్లు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, అమర వీరుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ కామాక్షి దేవి సమేత రామ లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 21)**

మనుబోలు మండలం బద్దెవోలులో శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం నూతన విగ్రహాల ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవాలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జ్యోతి దంపతులు, టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పార్వతీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ పరశురాముని కాలం నాటి అతి పురాతనమైన ఈ దేవాలయాన్ని నేటి ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని దేవాలయాన్ని పునర్మించుకోవడంలో సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ కామాక్షి దేవి రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. కమిటీ అధ్యక్షుడు వెంకటకృష్ణరెడ్డి మాట్లాడుతూ దేవాలయం పునర్నిర్మాణ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు ఎందరో దాతలు ముందుకు వచ్చి జయప్రదం చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. విగ్రహ ప్రతిష్టతో పాటు కుంభాభిషేకం, కళ్యాణం కూడా అంగరంగ వైభవంగా జరిపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువత ముందంజలో ఉండి కార్యక్రమాలను తమ చేతులు మీదుగా జరిపించడం విశేషంగా చెప్పారు. ఇతర రాష్ట్రాల నుండి చదువు కోసం వెళ్ళినటువంటి యువత హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై వంటి మహా నగరాల నుండి కార్యక్రమంలో కృష్ణ, శివ, చరణ్, నవీన్ ముందంజలో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామి గుడిని భవిష్యత్తులో కూడా అభివృద్ధి చేయడానికి పాల్పడతున్న ఎమ్మెల్యే, వారి తాతలకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. శ్రీ రామలింగేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఆకాంక్షించారు.

## 'హై టెన్షన్' గుంతలు

వర్షాలకు రోడ్ పై గుంతలు ఏర్పడ్డాయి. వాహనాలు రావడానికి, వెళ్ళడానికి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల స్థానిక కార్పొరేటర్ రోడ్డు అధ్వాన్నంగా ఉండడంతో మట్టిని తోలించడం జరిగింది. మరల వర్షం పడగానే గుంతలు ఏర్పడ్డాయి. భాగ్యనగర్ నాలుగో లైన్ కూడా సిమెంట్ రోడ్డు వేసి శాశ్వత పరిష్కారం చూపాలని, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు చొరవ తీసుకొని రోడ్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.






## షణ్ముఖ వెలుగు కథనానికి స్పందన

సింగరాయకొండ ఎంపిడిఓ, ఈఓపిఆర్‌డిలు ఇద్దరు తక్షణమే స్పందించారు. ఆక్రమణలు తొలగించాలని బింగినపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ట్యాంకు చుట్టు ఉన్న చెత్తాచెదారం తొలగించి, ట్యాంక్ పక్కనే ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన బంకును పై అధికారుల ఆదేశాలతో కార్యదర్శి ఆ బంకును తొలగించారు. దీంతో గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు ఎంపీడీవో, ఈఓపిఆర్‌డి, షణ్ముఖ వెలుగు దినపత్రిక యాజమాన్యం కుడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వర్షపు నీరు మళ్లింపు కార్యక్రమం

### ఉత్సాహంగా పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 21)**

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా గత పది రోజుల నుంచి ఒంగోలు నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెళ్లూరు కాలనీలో ఉన్న ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణం కూడా నీటితో నిండి పోయింది. ఏ.కే.యూ ప్రాంగణంలో నిలిచి ఉన్న నీటిని బయటకు పంపేందుకు వారం రోజుల క్రితం యూనివర్శిటీ అధికారులు చర్యలు తీసుకోవడం జరిగింది. అయితే మరలా రెండు రోజుల నుంచి తేలికపాటి జల్లులు కురుస్తున్నాయి. దీనితో ఏ.కే.యూ ప్రాంగణం లోని ఆటస్థలం వర్షపు నీటితో పూర్తిగా నిండి పోయింది. వర్షపు నీటిని బయటకు పంపేందుకు ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆద్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కొంత మేరకు పనులు నిర్వహించారు. ఇందులో భాగంగా పలుగు,పార చేత పట్టి వర్షపు నీరు మళ్లింపు కార్యక్రమం చేపట్టారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ పర్యవేక్షణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కే భాస్కర్, పి అజయ్ కుమార్, ఎన్ ప్రియాంక, ఎన్ సాయి శరణ్య, డికే సంఘమిత్ర, ఆర్ అంజలి భాయ్,కే.భూమిక తదితరులు వర్షపు నీటిని మళ్లించే పనుల్లో పాల్గొన్నారు. వీరితో పాటు ఏకేయూ సిబ్బంది రమేష్, వైఎస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

ఎల్లవేళలా అండగా ఉంటుందని, మనందరం ఒక పోలీసు కుటుంబమని, మీకు ఎల్లవేళల ప్రకాశం పోలీసులు బాసటగా ఉంటారని ఎస్పీ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరుపున రావలసిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పోలీస్ కుటుంబ సభ్యులకు ఏ సమస్య వచ్చిన తనను నేరుగా కలవచ్చునని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, డీపీఓ ఏవో రామ్మోహన్, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఏఏవో ఉస్మాన్ భాషా, డీపీఓ సూపరింటెండెంట్‌లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వర్కింగ్ జర్నలిస్ట్ కుటుంబాలకు ఫీజు రాయితీ కల్పించండి

### డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం (డిజెఎఫ్) డిమాండ్

### నోట్ ఫైల్‌కు విద్యాశాఖకు జెసి ఆదేశం



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, అక్టోబర్ 21)**

జిల్లాలో వివిధ ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా సంస్థలలో విధులు నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ కుటుంబాలకు చెందిన పిల్లలకు ప్రైవేట్ హై స్కూల్స్, కాలేజీల్లో 50% ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం (డిజెఎఫ్) రాష్ట్ర ప్రతినిధి ఎన్.నాగార్జున రెడ్డి సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జిల్లా జాయింట్ కలెక్టర్ ను కలిసి వినత పత్రం అందజేశారు. జిల్లాలో వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో వర్కింగ్ జర్నలిస్ట్ లుగా విధులు నిర్వహించుచున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ వర్గాలకు చెందిన పేద జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో రాయితీ ఇప్పించేందుకు చర్యలు చేపట్టవలసిందిగా నాగార్జునరెడ్డి జెసినీ కోరారు. ప్రకాశం జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలలో ఇప్పటికే 50% రాయితీ కల్పిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని జాయింట్ కలెక్టర్ దృష్టికి ఆయన తీసుకువెళ్లారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు అక్రిడిటేషన్ ను ప్రామాణికం లేకుండా అందరు జర్నలిస్ట్‌ల పిల్లలకు ప్రైవేటు స్కూల్స్, కాలేజీలలో జర్నలిస్టు పిల్లలకు రాయితీ కల్పించు విధంగా తగు చర్యలు చేపట్టి జిల్లాలోని జర్నలిస్టు కుటుంబాలకు సహాయ సహకారాలు అందించమని వినతి పత్రంలో ఆయన పేర్కొన్నారు. డిజెఎఫ్ అభ్యర్ధన మేరకు నోట్ ఫైల్ సిద్ధం చేయాలని విద్యాశాఖను జెసి ఆదేశించినట్లు డీజేఎఫ్ రాష్ట్ర ప్రతినిధి ఎన్ నాగార్జునరెడ్డి మీడియాకు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

26 మంది లబ్ధిదారులకు రూ.16.58 లక్షల చెక్కులు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 21)

వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థికసాయం అందించి అండగా ఉంటున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజక వర్గ పరిధిలోని 26 మంది లబ్ధిదారులకు రూ. 16.55 లక్షలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చెక్కులు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఆసరాగా, ఇంటి పెద్దగా వుంటూ పెద్దఎత్తున సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం చేస్తున్న మానవతావాది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మంత్రి కొనియాడారు. బాధితులందరి తరపున ముఖ్యమంత్రికి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్‌డిఎ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులుపడకూడదనే ఉద్దేశంతోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 21)

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలుగుదేశం శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల ముఖ్య నాయకులతో సమావేశమైన అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నవంబర్ - 26వ, తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు టీడీపీ శ్రేణులకు సభ్యత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని, నూతన సభ్యత్వ విధానంలో రూ. 100 లు చెల్లించి, సభ్యత్వం చేసుకున్న వారికి ప్రమాద భీమా రూ. 5 లక్షల రూపాయలు, సహజ మరణానికి రూ. 10 వేలు భీమా వర్తిస్తుందన్నారు. నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలకు, అభిమానులకు, సానుభూతి పరులకు పార్టీ సభత్వ నమోదు పై అవగాహన కల్పించి గతంలో జరిగిన నమోదు కంటే అత్యధికంగా పార్టీ సభ్యత్వ నమోదు చేయించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇన్ఛార్జ్ లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డిని కలిసిన వైసీపీ జిల్లా సెక్రెటరీ మధు వారి యువత



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 21)

వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని వైసీపీ జిల్లా సెక్రెటరీ మధు వారి యువత కలిశారు. పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. జిల్లాలో యువతను ఏకతాటిపై తీసుకొచ్చి పార్టీ బలేపేతానికి కృషి చేయాలని తెలిపారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిద్దాం

మంత్రి రామనారాయణరెడ్డి
జెడ్పీచైర్ పర్సన్ ఆనం అరుణమ్మ
కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 21)

దేశ ప్రజల రక్షణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ మహనీయులకు నివాళి అర్పిస్తూ, వారి కుటుంబాలకు అందరం తోడుగా ఉన్నామని తెలియజేసే మహోత్తరమైన రోజే పోలీసు అమరవీరుల దినోత్సవమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సంస్మరణ స్థూపం వద్ద విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పోలీసు లాంఛనాలతో ఘన నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున చెక్కులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. దేశ సరిహద్దుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ రక్షణలో ఎందరో సైనికులు అసువులు బాస్తున్నారన్నారు. అటువంటి వారి త్యాగనిరతిని గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని సందేశాన్ని ఇచ్చేందుకు ఇటువంటి సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. దేశ సరిహద్దుల్లో సైన్యం నిత్యం పోరాడుతూనే ఉంటుందని, సముద్ర మట్టానికి దాదాపు ఐదు కిలోమీటర్ల ఎత్తున ఉన్న హిమాలయాల్లో తమ ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి దేశాన్ని కాపాడుతున్నారన్నారు. అదేవిధంగా దేశ అంతర్గత భద్రత విషయంలో పోలీసులు నిత్య పోరాటం చేస్తున్నారని, నక్సలిజాన్ని రూపుమాపేందుకు ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా వల్ల యువత తమ భవిష్యత్ ను పాడు చేసుకుంటున్నారని, దీనిని సమర్థంగా ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ వారు కృషి చేయాలన్నారు. పాఠశాలలు , కళాశాలల స్థాయిలో ఎన్సీసీ లో విస్తృతంగా విద్యార్థులను చేర్చే విధంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కృషి చేయాలన్నారు. దీనివల్ల చిన్న వయసులోనే క్రమశిక్షణ, దేశభక్తి పెరిగి రక్షణ దళాలలో చేరి దేశానికి సేవ చేయాలనే స్ఫూర్తి కలుగుతుందన్నారు. అదేవిధంగా పోలీస్ సెలక్షన్స్ లో నిలిచి, శిక్షణలో ఉద్యోగాలు త్రుటిలో తప్పిపోయిన వారికి దేవదాయశాఖలో సెక్యూరిటీ గార్డ్స్ గా తీసుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రేపటి సమాజానికి భద్రత కల్పించే ప్రక్రియలో ప్రాణాలను అర్పించిన వారికి నివాళి ఘటించడమే కాకుండా ఆయా కుటుంబాలను భవిష్యత్తులో కూడా ఆదుకుంటామన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలకు గుర్తుగా సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని, సమాజ రక్షణకై పోరాడుతున్న పోలీసుల కృషి స్ఫూర్తిదాయకమన్నారు. వారు ఎల్లప్పుడూ ప్రజల మనసుల్లో నిలిచి ఉంటారని వారి సేవలను కొనియాడారు. జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ 1959వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీ జమ్మూ కాశ్మీర్ లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో సముద్రమట్టానికి ఐదు కిలోమీటర్ల ఎత్తున గల భారత దేశ సరిహద్దు అయిన లడాక్ భూ భాగం లోకి చైనా దురాక్రమణకు పాల్పడిన సమయంలో అసువులు బాసిన వీర జవాన్ల కు నివాళిగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. గత సంవత్సరం విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీస్ సిబ్బందికి తమ ప్రగాఢ నివాళి అర్పిస్తున్నామన్నారు. అదే విధంగా అమరులైన వారి కుటుంబాలను ఆదుకునేందుకు, అవసరమైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎప్పుడు సంసిద్ధంగా ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ దేశ సరిహద్దుల నుండి మన ఇంటి సరిహద్దుల వరకు అనునిత్యం కాపాడుతూ తమ ప్రాణాలను సైతం ఒడ్డి జవాన్లు, పోలీసులు పోరాడుతున్నారన్నారు. జిల్లాలో పోలీస్ సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రతి శుక్రవారం వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

జిల్లాలో గత సంవత్సరం ప్రాణాలోదిలిన 12 మంది పోలీసు వారికి నివాళి అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున పరిహారం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, అడిషనల్ ఎస్పీ సౌజన్య, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నీలం నాగేంద్ర ఫిర్యాదుతో నిర్లక్ష్యం వీడిన పోలీసులు

దళిత బాలిక కేసులో ఎట్టకేలకు ఎఫ్ఐఆర్
అత్యాచారం, ఫోక్సో యాక్టు, ఎస్సీ ఎస్టీ యాక్టు సెక్షన్లతో నిందితుడిపై కేసు నమోదు
దళిత నేత నీలం నాగేంద్రకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు





(షణ్ముఖవెలుగు, ఒంగోలు, అక్టోబర్ 21)

దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఫిర్యాదుతో నిర్లక్ష్యం వీడిన పోలీసులు దళిత బాలికపై అత్యాచారం చేసిన నిందితుడు షేక్ రసూల్ భాషాపై అత్యాచారం, ఫోక్సో యాక్టు, ఎస్సీ ఎస్టీ యాక్టు సెక్షన్లతో కేసు నమోదు చేశారు. దళిత బాలికకు రిమ్స్ లో వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకుమాను రవి సోమవారం ఒంగోలులోని రిమ్స్ వద్ద విలేకరులతో మాట్లాడారు. నాగులుప్పలపాడు మండలం కొత్తకోట గ్రామానికి చెందిన దళిత బాలిక మేదరమెట్ల నుంచి ఇంటికి వస్తుండగా, పోలీసు దుస్తుల్లో ఉన్న షేక్. రసూల్ భాషా అటకాయించి అత్యాచారం చేశాడన్నారు. బాలిక ఫోటోలు యూట్యూబ్లో పెడతానని బెదిరించి ఆ బాలికపై పలుమార్లు అత్యాచారం చేశాడన్నారు. ఈ క్రమంలో దళిత బాలిక గర్భం దాల్చిందని, శరీరంలో మార్పులు గుర్తించి తల్లి నిలదీయడంతో రసూల్ బాషా గురించి తల్లికి చెప్పిందన్నారు. రసూల్ భాషాకు బాలిక తల్లి ఫోన్ చేసి మాట్లాడితే, తాను ఆ బాలికను వివాహం చేసుకుంటానని, తాను కేంద్ర ప్రభుత్వ పోలీసులని నమ్మించి సుమారు 5 లక్షల రూపాయలు విలువ చేసే బంగారం నగదు తీసుకున్నాడన్నారు. బాలిక తల్లి ఏటీఎం కార్డు, ఫోన్ పే మొబైలు దగ్గర పెట్టుకొని తన సొంత అవసరాలకు డబ్బు ఖర్చు చేశాడన్నారు. 2024 ఏప్రిల్ లో బాలిక ఒక మగ బిడ్డకు జన్మనిచ్చిందని, వివాహం చేసుకోవాలని అడిగితే రసూల్ బాషా అతని కుటుంబ సభ్యులు మాల మాదిగలను మా ఇళ్ళ ముందుకే రానివ్వం, పెళ్లి చేసుకుని ఇళ్లలోకి ఎలా తీసుకెళ్తామని అవమానించారన్నారు. దీంతో బాధితులు బాలికను వెంటబెట్టుకొని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావును న్యాయం జరిపించాలని ఆశ్రయించారన్నారు. ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావుకి అక్టోబర్ 7న బాధిత దళిత బాలిక ఫిర్యాదు చేసిందన్నారు. డీఎస్పీ బాలిక ఫిర్యాదును నాగులుప్పలపాడు పోలీసులకు పంపకుండా, రూరల్ సీఐకి పంపారని, రూరల్ పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీకాంత్ వర్షం వచ్చిందని వరద వచ్చిందని ఎమ్మెల్యే వచ్చాడని సాకుల మీద సాకులు చెప్పి కేసు నమోదు చేయలేదన్నారు. చంటి బిడ్డతో పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితురాలు చేత మూడుసార్లు ఫిర్యాదు రాయించారన్నారు. దీంతో బాధితురాలు నీలం నాగేంద్రరావుకు స్టేషన్లో జరుగుతున్న తంతు చెప్పడంతో, నాగేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీంతో నాగులప్పలపాడు పోలీసులు క్రైమ్ నెంబర్ 154 /2024 గా, ఫోక్సో యాక్ట్, అత్యాచారం, మోసం, ఎస్సీ ఎస్టీ యాక్ట్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారన్నారు.

# పంట కాలవను ఆక్రమణలు నుండి కాపాడండి

గ్రీవెన్స్‌డేలో తాహసిల్దార్ కి విజ్ఞప్తి

(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 21)



తిరుపతి జిల్లా నాయుడుపేట తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా తహసిల్దార్ కు కార్మిక సంఘ నేత చాపల వెంకటేశ్వర్లు, న్యాయవాది చంద్రగిరి హరిబాబు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయుడుపేట మండలంలోని సర్వే నంబర్ 169 లో మందబైలు నుండి ప్రవహించే ఏటి కాలువ ఎల్. ఏ సాగరం మీదుగా విన్నమాల పుదురు మీదుగా వెళుతుందని, ఈ కాలవను బడా బాబులు కబ్జా చేసారని కబ్జా వల్ల తేలికపాటి వర్షాలు కురిస్తేనే ఎల్‌ఏ సాగరంలోని సాగు చేసుకున్న భూములు చెరువులను తలపిస్తున్నాయని తెలిపారు. అంతే గాక ఈ ప్రాంతంలో వెళుతున్న జాతీయ రహదారి నిర్మాణం వల్ల పంట కాలువ కనుమరుగైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాలు వల్ల లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకునే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు పంట కాలువను కూడా ఆక్రమించి వెంచర్లు నిర్మించడానికి సిద్ధమవుతున్నారని దీనివల్ల ఈ ప్రాంతమంతా కూడా వరద ముప్పు ప్రాంతం అయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. నాయుడుపేట తాహసిల్దార్ వారు తక్షణం జోక్యం చేసుకొని పంట కాలువ సర్వే చేసి హద్దులు చూపి పంట కాలను కాపాడాలని వారు కోరారు. అంతకుముందు వంట కాలవలు ఆక్రమించు వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని వీఆర్వో, సర్వేయర్ రిపోర్ట్ పంపాలని ఆమె ఆదేశించారు.

## 28న అనంతసాగరంలో ప్రజా విజ్ఞపనల స్వీకరణ

హాజరుకానున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
తక్షణమే సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రూపకల్పనపై అధికారులతో చర్చించిన మంత్రి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆత్మకూరు, అక్టోబర్ 21)

అనంతసాగరం మండల కేంద్రంలో ఈనెల 28న సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వయంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొననున్నారు. సోమవారం సాయంత్రం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు డిఎస్పి, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని , ఈ మేరకు తాను స్వయంగా పాల్గొని క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి ఆనం తెలిపారు. తొలుత ఈనెల 28న అనంతసాగరంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొంటానని పేర్కొన్నారు.. అనంతరం , ప్రతీ సోమవారం ఒక్కొక్క మండల కేంద్రంలో నిర్వహించే మండల స్థాయి కార్యక్రమంలో పాల్గొంటానని చెప్పారు. అధికారులందరూ కూడా పూర్తి సమాచారంతో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రి ఆదేశించారు. తక్షణమే సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా అధికారులకు వివరించిన మంత్రి, ఇందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని ఆదేశించారు. ఆత్మకూరు నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి, మరియు పలు అంశాలపై మంత్రి అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, డి.ఎస్.పి వేణుగోపాల్, కమిషనర్ గంగా ప్రసాద్, ఆత్మకూరు,సంగం సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఆత్మకూరు నియోజక వర్గ అన్ని మండలాల సబ్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం







(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 21)

కనిగిరి పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సోమవారం సిఐ ఖాజావలి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అమరులైన పోలీసులకు ఘన నివాళులు అర్పిపించారు.అలాగే సిఐ, ఎస్ఐలు పోలీసు సిబ్బంది, స్వచ్ఛద సంస్థల ప్రతినిధులు, ప్రజలు విద్యార్థినీలు హాజరై నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోలీసుల సేవలను వారు స్మరించుకున్నారు. ప్రజల రక్షణలో పోలీస్ సేవలు కీలకమని వారి సేవలను కనిగిరి శాసనసభ్యులు కొనియాడారు. వారి ప్రాణాలు అర్పించడం వల్లే సమాజంలో శాంతి, భద్రతలు కాపాడబడుతున్నాయి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోలీస్ అమరవీరులు చూపిన ధైర్యం, క్రమశిక్షణ ప్రతి ఒక్క పోలీసు సిబ్బందికి ఆదర్శప్రాయమని, వారు చూపిన మార్గంలో కష్టాలను తట్టుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుంచి చెప్పులు బజారు, ఎంఎస్ ఆర్, వై ఎస్ ఆర్ బజారు మీదుగా స్థానిక పామూరు బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. ఇందులో అమరులైన పోలీస్‌లకు వారంతా జోహార్లు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.సెంటర్ లో మానవహారం ఏర్పాటు చేసి అమరులైన వారి కోసం శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ సందర్భంగా సి ఐ ఖాజావలి మాట్లాడుతూ పోలీసులు ప్రజల రక్షణ కోసం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ ప్రేరణాత్మకమని, వారి స్ఫూర్తితో పోలీసు శాఖ నిరంతరం ప్రజల కోసం సేవలందిస్తుందన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు వారం రోజులు పాటు జరుగుతాయని అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు శ్రీరామ్, కోటయ్య, మాధవరావు పోలీస్ సిబ్బంది, ఎన్‌సిసి ఆఫీసర్ రత్నం, టిడిపి నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, ఫిరోజ్, పారా లీగల్ వాలంటీర్లు, ఎన్‌జిఓ ప్రతినిధులు మంద్రు రమేష్ బాబు, పి. నవ కుమార్, రాజేష్, సలోమి,పోలీసు కుటుంబాలు, ఎన్‌సిసి విద్యార్థులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 21)

ఒంగోలులోని పోలీస్ గ్రౌండ్‌లో జరిగిన విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవంలో పాల్గొని నివాళులు అర్పించారు. ఒంగోలు రూరల్ సర్కిల్ సీఐ ఎన్ శ్రీకాంత్ బాబు, విధులు నిర్వహిస్తు ప్రాణత్యాగం చేసిన పోలీసులకు సెల్యూట్ చేశారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

ఆరుగురు అరెస్టు
రూ.5070లు స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 21)

మండల కేంద్రమైన ఉలవపాడు గుణా హెూటల్ వెనుక రబ్బరు కంపెనీ దగ్గర పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందుకున్న ఎస్ఐ కె అంకమ్మ తన సిబ్బందితో కలసి దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురుని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5070 నగదు సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ త్యాగాల వల్లే సమాజంలో స్వేచ్ఛగా జీవిస్తున్నాం

చేజర్ల ఎస్ఐ ప్రభాకర్



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 21)

పోలీసులు విధుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజారక్షణలో ఎందరో అసువులు బాసుతున్నారు. వారి కుటుంబాలకు అందరం తోడుగా ఉన్నామని పేర్కొంటూ.. అటువంటి వారి త్యాగాలును గుర్తు చేసుకుంటూ.. పోలీస్ త్యాగాల వలన సమాజంలో స్వేచ్ఛగా ప్రజలందరూ జీవిస్తున్నారని చేజర్ల ఎస్సై ప్రభాకర్ పేర్కొన్నారు. చేజర్ల లో సోమవారం ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు పోలీస్ అమరవీరుల సేవలను కీర్తిస్తూ పోలీసులు, విద్యార్థులు సంయుక్తంగా కలిసి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ లో మానవహారం ఏర్పాటు చేసి పోలీస్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ విధులను నిర్వహించడంలో వెనుకంజ వేయకపోవడం, ప్రతి ఒక్క పోలీస్ అధికారి స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పోలీసు వ్యవస్థ సమర్థంగా పనిచేస్తే ప్రజలందరూ సుఖంగా ఉంటారని తెలిపారు. అన్ని వృత్తుల్లోకి పోలీసు ఉద్యోగానికి ప్రజల్లో ప్రత్యేకమైన గౌరవం ఉందన్నారు. పోలీసులు నిర్వహించే విధులు ప్రతి ఒక్కరిలో ఉత్తేజం స్ఫూర్తి కలిగిస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. విధినిర్వహణలో పోలీసులు అమరులైన వారి కుటుంబ సభ్యులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాష్యత కేంద్రం వారి వివిధ రుణ పథకాలు

సబ్సిడీ పథకాల గురించి అవగాహన



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 21)

మండలం లింగోజిపల్లె గ్రామంలో సోమవారం వివిధ రకాల బ్యాంకులోన్ల గురించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోనా రాజకుమార్ (ఎస్ఎస్‌టీ -సిఎఫ్ఎల్ కంభం మండల కౌన్సిలర్), కొత్తపల్లి నాగరాజు(ఎస్ ఎస్ టీ - సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్)ఇరువురు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం బ్యాంకుల నుండి రుణాలు పొందే సౌకర్యం కల్పించిందని అన్ సెక్యూర్డ్ పర్సనల్ లోన్స్, హెూమ్ లోన్స్, వెడ్డింగ్ లోన్స్, శాలరీ అడ్వాన్స్ లోన్స్, ఏద్యుకేషన్ లోన్స్, మెడికల్ లోన్స్, సెల్ఫ్ ఎంప్లాయడ్ లోన్స్, పర్సనల్ లైన్ ఆఫ్ క్రెడిట్ లోన్స్, సెక్యూర్డ్ పర్సనల్ లోన్స్, కారు ద్విచక్ర వాహనం మరియు ఆటో లోన్స్, స్మాల్ పర్సనల్ లోన్స్, లైన్ ఆఫ్ క్రెడిట్ లోన్స్, గోల్డ్ పర్సనల్ లోన్స్, ట్రావెల్ లోన్స్, క్విక్ లోన్ యాప్‌లు తదితర లోన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ లోన్ల గురించి మీకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామని అవసరమైన వాళ్ళు వీటిని ఉపయోగించుకోవాలని అలాకాకుండా ఎవరైనా సైబర్ నేరగాళ్ళు మీకు ఫోన్ చేసి ఓటీపీ అడిగితే మీరు ఇవ్వకండి కండి ఒకవేళ మీరు మీ డేటాను ఇతరులకు తెలియజేస్తే మీ అకౌంట్ నుండి డబ్బులు మాయం చేస్తారన్నారు. ఎవరైనా మీకు ఫోన్ చేసి విసిగిస్తే వెంటనే సంభంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేం!

– మార్కాపురం సీఐ సుబ్బారావు – ఘనంగా ర్యాలీ నిర్వహణ

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 21)



పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేమని సీఐ సుబ్బారావు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, పోలీసు అమర వీరుల వారోత్సవాలను సోమవారం మార్కాపురం పోలీస్ సిబ్బంది అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ పి.సుబ్బారావు మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలను కొనియాడుతూ ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఈనెల 21 వ తేదీ నుండీ 31 వరకు మార్కాపురం పోలీసు స్టేషన్ పరిధిలో ఈ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు సీఐ తెలిపారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల కీలకమైన పాత్ర, విధులు,త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యంగా సీఐ సుబ్బారావు పేర్కొన్నారు. 1959వ సంవత్సరం, అక్టోబర్ 21వ తేదీన దేశ భద్రత కోసం పదిమంది సీఆర్‌పీఎఫ్ జవాన్‌లు భారత్, చైనా సరిహద్దుల్లో ఉన్న లడక్ లోని ఆక్సాయ్‌చిన్ వద్ద విధులు నిర్వహిస్తూ ఉండగా భారీ సంఖ్యలో చైనా సైనికులు భారత్ సరిహద్దుల్లోకి చొరబడి ఒక్కసారిగా మన సీఆర్‌పీఎఫ్ జవాన్‌లపై విరుచుకుపడ్డారు. సంఖ్యా బలం తక్కువుగా ఉన్నప్పటికీ భారత్ జవాన్‌లు ఆత్మస్థైర్యంతో చైనా సైనికులను ఎదురిస్తూ, చివరి రక్తం బొట్టు వరకు పోరాడారు. దేశం కోసం అసువులు బాశారు. ఈ ఘటన పురస్కరించుకుని ప్రతీ ఏటా అక్టోబర్ 21వ తేదీ పోలీసుల అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నామన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టౌన్ ఎస్సై, సైదు బాబు రూరల్ ఎస్సై అంకమ రావు, టిడిపి నాయకులు కందుల రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఒక్కళ్ళగడ్డ మల్లికార్జున, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, బిజెపి నాయకులు పివి కృష్ణారావు లతోపాటు, విద్యార్థులు, కార్మికులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ కూనం అనిల్‌రెడ్డి భౌతిక గాయానికి పలువురు నివాళి




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 21)

ఉలవపాడు మండలంలోని బద్దిపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ కూనం అనిల్ రెడ్డి భౌతిక గాయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రభుత్వ అధికారి,నాయకులు, సందర్శించి నివాళులు అర్పించిన, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు,కావలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాపరెడ్డి గారు, ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ కలెక్టర్ విజయ కుమార్, ఉలవపాడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, జె సి ఎస్ కన్వీనర్ వెలిచేర్ల ధనకోటి, మండల వైస్ యం పి పి ఫజిల్,కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ భాషా, మాజీ జడ్పీటిసి కొటు కొటిలింగం, భీమవరం నాయకులు చీమకుర్తి కృష్ణారెడ్డి, సర్పంచ్ గారి తనయుడు యం. నాగేశ్వరరావు , చాగొల్లు నాయకులు సర్పంచ్ భర్త లేళ్ళపల్లి చంద్రశేఖర్, ఉలవపాడు మాజీ సర్పంచ్ దార్ల కోటేశ్వరావు, నాయకులు జనార్ధనరెడ్డి, సుధాకర్ ,బాలకోటయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలుతో కలసి వారి కుటుంబానికి పెద్దలు అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనం రాఘవరెడ్డిని, కుటుంబ సభ్యులును పరమార్శించి, ఉలవపాడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు సానుభూతి తెలిపారు.

## పేద విద్యార్థుల అభివృద్ధే రజక విద్యా సేవా సంక్షేమ సంఘం లక్ష్యం

రజక విద్యా సేవా సంక్షేమ సంఘ
ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 21)

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో గత కొన్నేళ్లుగా ఉపాధ్యాయులు నిరుపేద కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కేవలం విద్య వల్లనే అది సాధ్యం అవుతుందని గమనించి రజక వృత్తిదారుల వారి కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశ వారికీ ప్రోత్సహక బహుమతులను అందిస్తున్నది అన్ని దేవులపల్లి శంకర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ లో గత ఉన్నత విద్య అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశగా వారికి ప్రోత్సాహక బహుమతులు అందింస్తున్నామని కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి లో ప్రతిభ మెరిట్ ఆధారంగా మంచి మార్కులు సాధిస్తున్న రజక, పేద, తల్లి లేదా తండ్రి లేని విద్యార్థుల అండ్ తెలంగాణ రాష్ట్రాలలో పేద విద్యార్థులకు అట్టడుగునా రజక కుటుంబాల విద్యార్థిని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం,వారి అభ్యున్నతికి పాటుపడే విధంగా తల్లిదండ్రులు లేని వారి విద్యోన్నతి కోసం ,సంక్షేమం కోసం, తదితర విద్యా సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు వారి సహాయ సహకారాలను సహృదయంతో అందించాలని దేవలూటి శంకర్ తెలిపారు.వివిధ డిపార్ట్మెంట్స్ ఉద్యోగస్తులు, ఉపాధ్యాయుల,పెన్షనర్స్ ఆధ్వర్యంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేయబోతునట్లు ప్రతి ఒక్కరూ వారి సహాయ సహకారాలను అందించాలని దేవలూటి శంకర్ తెలిపారు.అందిస్తున్నామని ఇక నుండి కూడా తమ సేవలను రెండు తెలుగు రాష్ట్రాలలో విస్తరింపస్తామని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ ఒకప్రకటన తెలిపారు.రజకులు అనేక ప్రాంతాలలో, జిల్లాలలో, వెనుకబడి ఉన్నారని తల్లిదండ్రులు లేని పిల్లలు పేదరికం కారణంగా ఉన్నత విద్యలు చదవలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.అటువంటి విద్యార్థులకుమా సంస్థ చేయూతని అందిస్తుందని తెలిపారు.

## గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 21)

మండలంలో రిసర్వే జరిగిన గ్రామాలలో, రీ సర్వే వలన కలిగిన ఇబ్బందులను తెలుసుకొని వారి నుండి అర్జీలు స్వీకరించుటకు 23వ తేదీ నుండి గ్రామ సభలు జరుగును. 23వ తేదీ నీలకంఠాపురం, 24వ తేదీ కోటతిప్పల, 25వ తేదీ నల్లగండ్ల, 26 వ తేదీ ఆనందపురం, 29వ తేదీ ముప్పలపాడు, 30వ తేదీ దాసర్లపల్లి, నవంబర్ 5వ తేదీ మసాయిపేట, నవంబర్ 6వ తేదీ హనుమంతునిపాడులో గ్రామ సభలు జరుగును. కావున ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.

# ప్రజా ఫిర్యాదుల పై వెంటనే విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చేయాలి

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 21)

మీ పేరుతో పంపిన కొరియర్ లో డ్రగ్స్, తుపాకీలు ఉన్నాయని సైబర్ మోసగాళ్లు ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీస్ నుండి కాల్ చేస్తున్నామని చెప్తే భయపడి డబ్బులిచ్చి మోసపోకండని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. బాధితులు నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కారించుటకు కొరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీనిర్వహించారు. జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన 69 ఫిర్యాదిదారుల అర్జీలను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి నిర్ణీత సమయంలో వాటిని పరిష్కారించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఇటీవలి కాలంలో ఆన్లైన్ మోసాలు బాగా పెరిగిపోయాయని, ఫ్రాడ్ కాల్ స్కామ్ తో సైబర్ మోసగాళ్ళు అమాయక ప్రజలను టార్గెట్ చేస్తూ నేరగాళ్లు ముందుగా ఆన్లైన్ ద్వారా మీ ఫోన్ నెంబరు, ఆధార్, బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ వివిధ మార్గాలలో తెలుసుకొని, మీ పేరు, అడ్రెస్ , ఆధార్ నెంబర్ తో వచ్చిన కొరియర్ లో తుపాకీ, డ్రగ్స్ ఉన్నాయని లేదా మీ పిల్లలు, భర్త, కుటుంబ సభ్యులు తప్పు చేసి మా ఆధీనంలో ఉన్నారని లేదా మీ పాత అకౌంట్ లోన్స్ లో మోసం జరిగిందని, బ్లూ ఫిల్మ్ చూస్తున్నారని, మీ పేరుపై ఉన్న సిమ్ కార్డుతో మరొక వ్యక్తి నేరాలు చేశారని, సిబిఐ, ఈడి, కస్టమ్, ఏసీబీ అధికారుల్లా వాయిస్, వీడియో కాల్ చేసి ముందుగానే సేకరించిన మీ వివరాలన్నీ చెప్పి భయపెడతారని, అచ్చం పోలీస్ ఇతర గవర్నమెంట్ అధికారులా మాదిరి పోలీస్ డిపార్టుమెంటు లోగోస్ కనపడేలా, సెట్టింగ్ వేసిన పోలీస్ స్టేషను మరియు కోర్ట్ ల నుండి పోలీస్ యూనిఫామ్, కోర్టు జడ్జి డ్రెస్ లో కనిపిస్తూ మీతో మాట్లాడి, ఇంటరాగేషన్ చేస్తున్నట్లుగా నటిస్తూ, ప్రశ్నల మీద ప్రశ్నలు అడిగి భయపెడుతూ మీకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్లను కూడా ఫ్రీజ్ చేస్తామని, అందుకోసం ఆర్బీఐ నుంచి అప్రూవల్ తీసుకొచ్చామని ఫేక్ లెటర్ చూపిస్తూ మీ అకౌంట్ లో ఉన్న డబ్బుని పోలీస్ డిపార్టుమెంటు ఖాతాల్లోకి ట్రాన్స్ఫర్ చేయాలంటూ అకౌంట్ వివరాలు చెప్తారని, నేరం చేయలేదని రుజువు అయ్యాక.. ఆ డబ్బును తిరిగి మీకు ట్రాన్స్ఫర్ చేస్తామని నమ్మించి సైబర్ మోసగాళ్లు మీ అకౌంట్ల నుండి లక్షల్లో కాజేస్తారన్నారు. కావున ప్రజలు అలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు కానీ సీబీఐ, కస్టమ్స్, విజిలెన్స్, ఇన్వెస్టిగేషన్ బ్యూరో అని మొదలగు సెంట్రల్ ఏజెన్సీస్ వారి పేరిట కాల్ చేసి



భయపెట్టి, డబ్బులు ట్రాన్స్ఫర్ చేయమన్నా లేక బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ , బ్యాంకు కార్డ్స్ డీటెయిల్స్ , ఓటీపీ,ఇతర పర్సనల్ వివరాలు అడిగితే ఇవ్వొద్దని జిల్లా ఎస్పీ సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీస్ వారు ఎవరూ లోకల్ పోలీసులను సంప్రదించకుండా మిమ్మల్ని అరెస్ట్ చేయరని, అలా మీకు తెలియని వాళ్ళ నుండి అనుమానాస్పదంగా వీడియో కాల్స్ వస్తే కాల్ లిఫ్ట్ చేయకపోవడమే ఉత్తమమని, ఏదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ సైబర్క్రైం.జీవోవి.ఇన్లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దిశా ఇన్స్పెక్టర్ సుధాకర్, డీటీసీ ఇన్స్పెక్టర్ సమీముల్లా, ఎస్సీ,ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు,ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ను దూషించారని ఫిర్యాదు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 21)

శుక్రవారం కొత్తపట్నంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో కొత్తపట్నం ఎంపీటీసీ రామలింగం వెంకటరావు కొత్తపట్నం ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి ఎం వైష్ణవిని అసభ్య పదజాలంతో సంస్కారహీనంగా దూషించాడు. ఈ సంఘటనపై సోమవారం కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లాలోని ఇతర లేడీ డాక్టర్స్ తో కలిసి డాక్టర్ వైష్ణవి ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా వెంటనే స్పందించి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి తక్షణమే ముగ్గురు అధికారులతో ఎంక్వయిరీ కమిటీ వేశారు. మండల సర్వసభ్య సమావేశంలో ఒక లేడీ డాక్టర్ని అందరిముందు అసభ్యంగా దూషించడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రాధమిక వైద్యాధికారుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షలు డాక్టర్ రాహుల్ ,జనరల్ సెక్రటరీ డాక్టర్ ఖాదర్ మస్తాన్ బీ, తీవ్రంగా ఖండించారు. ఇటువంటి దూషణలు మహిళా డాక్టర్ల ఆత్మభిమానాన్ని దెబ్బతీస్తాయని, ఇటువంటి సంఘటనలు ఉపేక్షించరాదనీ ఇంచార్జి జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ హేమంత్ అభిప్రాయపడ్డారు. జరిగిన సంఘటనను ప్రకాశం జిల్లా ప్రాధమిక వైద్యాధికారులందరూ ముక్తకంఠంతో ఖండించారు. సంఘటనపై తక్షణమే స్పందించిన కలెక్టర్ ఎ తమీమ్ అన్సారీయాకి ఆంధ్రప్రదేశ్ ప్రాధమిక వైద్యాధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాహుల్, జనరల్ సెక్రటరీ షేక్ ఖాదర్ మస్తాన్బీలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదాల నివారణే లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్ఛార్జి, అక్టోబర్ 21)

మార్కాపురం సర్కిల్లో ప్రమాదాల నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మండలంలోని కోమటికుంట వద్ద యాక్సిడెంట్ జోన్ను రూరల్ ఎస్ఐ అంకమ్మరావుతో కలిసి మార్కాపురం సీఐ సుబ్బారావు పరిశీలించారు. అక్కడున్న ఇబ్బందులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి ప్రమాదాల నివారణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సీఐ సుబ్బారావు తెలిపారన్నారు.

## ఏపిఎస్ఆర్టిసి బస్ పాసులకు ఇబ్బంది పడుతున్న స్టూడెంట్స్

(షణ్ముఖ వెలుగు, వెంకటగిరి ఇన్ఛార్జి, అక్టోబర్ 21)

ఏపిఎస్ఆర్టిసి బస్పాస్లకు ఈ నెల 5, 6వ తేదీలలో సాఫ్ట్ వేర్ ఆధునీకరణ చేయుని కారణము వలన స్టూడెంట్స్ బస్ సెంటర్ల లో వద్ద తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కొత్త సాఫ్ట్ వేర్ అప్డేట్ వలన ఉదయం నుంచి రాత్రి వరకు బస్ పాసులకు కాలేజీలకు కూడా వెళ్ళకుండా స్టూడెంట్స్ ఇబ్బంది పడుతున్నారు. పేద విద్యార్థులు బస్ ఛార్జీలు ఎక్కువగా ఉండడం వల్లనా విద్యార్థులు బస్ పాస్ తీసుకుంటే కుటుంబ మీద భారం తగ్గుతుందని విద్యార్థులు గంటల సమయం అయినా ఇళ్లకు రాత్రి బస్ సమయం అవుతున్న లేక చేయకుండా బస్ సెంటర్ వద్ద వేచ్చి ఉండడం పై వారుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఏపిఎస్ఆర్టిసి అధికారులు స్పందించి పాత విధానంలో పాస్ లను ఇవ్వాలని విద్యార్థులు తమ ఆవేదన తెలుపుతున్నారు.

## అర్జీలను వెంటనే పరిష్కరించండి

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

హనుమంతునిపాడులో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే






(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 21)

మండల కేంద్రంలోఎంపీడీవో కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల ప్రజల నుండి వచ్చినటువంటి అర్జీలను స్వీకరించి శాఖల వారీగా అధికారులకు అందజేశారు. ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టుదలతో పనిచేస్తున్నా

## గడిచిన ఐదేళ్లలో ఆత్మకూరులో అభివృద్ధి ఊసే లేదు

మళ్లీ ఆత్మకూరు అభివృద్ధిని పట్టాలెక్కించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా

ప్రత్యేక కార్యాచరణతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రతిఒక్కరూ కూడా ఆత్మకూరు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 21)

ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టుదలతో పనిచేస్తున్నానని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నాయకులతో మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆత్మకూరు పట్టణంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత ప్రభుత్వం చేసిందేమి లేదని, మళ్లీ ఆత్మకూరు అభివృద్ధిని పట్టాలెక్కించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు మంత్రి అన్నారు. ఆత్మకూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు స్థానిక నాయకులు, ప్రజలు భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై యాక్షన్ ప్లాన్ తయారుచేస్తున్నామని పేర్కొన్న మంత్రి, ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని చెప్పారు. పట్టణంలో ఎల్ఈడి లైట్లు, అన్నివార్డుల్లో సీసీ రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, ప్రాధాన్యతక్రమంలో పనులు చేపడ్తామన్నారు.

9 కోట్లతో తాగునీటి స్కీంను పనులు చేపట్టామని, దీంతో ఆత్మకూరు ప్రజల దాహార్తి శాశ్వతంగా తీరనుందన్నారు. ఆత్మకూరు సమీపంలోని టిడ్కో ఇళ్లల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు పట్టణంలో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, అన్ని వార్డుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేస్తానని, ఎవరైనా పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చూపితే వెంటనే సస్పెండ్ చేస్తామన్నారు. త్వరలో ఆత్మకూరులో బీసీ బాలికల రెసిడెన్షియల్ కళాశాలను, ఆర్ అండ్ బి అతిథిగృహాలను ఆయాశాలఖ మంత్రులతో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. తహశీల్దారు కార్యాలయం కూడా పూర్తికావచ్చిందన్న మంత్రి, త్వరలోనే నూతన షాదీ మంజిల్ నిర్మాణానికి చర్యలు చేపడ్తామన్నారు. పట్టణంలోని అన్ని రోడ్లను ఆధునీకరిస్తామన్నారు. పార్కుల అభివృద్ధి, ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు చేపడ్తామన్నారు. ఆత్మకూరు పట్టణంలో చేపట్టనున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక నాయకులందరూ భాగస్వామ్యమై తమ వంతు సహకారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, సభ్యత్వ నమోదు పరిశీలకులు కార్తీక్, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు, మెట్టుకూరు ధనుంజయరెడ్డి, ఆత్మకూరు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## పార్క్ స్థలంలో అక్రమ నిర్మాణం అరికట్టండి..

నెల్లూరులో 13వ డివిజన్ సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళిన

ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 21)

నెల్లూరులో 13వ డివిజన్ హెచ్ పి గోడౌన్ సమీపంలోని నాలుగు పార్కుల సెంటర్ వద్ద ప్రజలకు ఉపయోగ పడే పార్కు ముందు అడ్డంగా చేబడుతున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు 13వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వైఎస్సార్సీపీ నాయకులతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్రెడ్డి కమిషనర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ ప్రజలకు ఇంతవరకు ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడం సిగ్గు చేటు అన్నారు. నెల్లూరు నగరానికి మంత్రి నారాయణ ఇచ్చిన హామీలు కూడా పక్కన పెట్టేసారని విమర్శించారు. ఇవేమీ పట్టించుకోకుండా తెలుగుదేశం పార్టీ నేతలు నెల్లూరులో ప్రజలకు ఉపయోగపడే స్థలాల ముందు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని అన్నారు. 13 డివిజన్ లో పార్కు స్థలంలో టిడిపి నేతలు ఆక్రమణలకు తెరలేపుతున్నారని అన్నారు. ప్రజలకు ఆహ్లాదం పంచే పార్కుల్లో వారు ఇష్టా రీతిలో అర్థరాత్రి సమయంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి పార్కుల ప్రశాంత వాతావరణన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్మాణం జరుగుతున్న విషయాన్ని నిన్నటి రోజునే తాము మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురావడం జరిగిందని, కమిషనర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ అక్కడ రాత్రివేళల దౌర్జన్యంగా నిర్మాణాలు సాగిస్తున్నారని తెలిపారు. అందుకే నేరుగా కమిషనర్ను కలిసి అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టకపోతే, భవిష్యత్తులో తామే ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నీలి రాఘవరావు, వైసిపి నాయకులు , నేతాజీ సుబ్బారెడ్డి, అబ్దుల్ మస్తాన్, భాష, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మున్సిపల్ అధికారులారా ఈ కంపు భరించలేం చాపల మార్కెట్ వైపు చూడండి



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్ఛార్జి, అక్టోబర్ 21)

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం అక్టోబర్ 21వ తేదీ సోమవారం సూళ్లూరుపేట రాయల్ సినిమాహాల్ వద్ద గల చాపల మార్కెట్లో దుర్గంద మైనటువంటి వాసనలు వస్తున్నాయి. ఈ చాపల మార్కెట్ వద్ద సరిగా శుభ్రపరచకపోవడంతో వచ్చే పోయేటువంటి రహదారులకు పాఠశాలలకు పాదాచార్లకు అనేకమైనటువంటి ఇబ్బందులు కలుగుతున్నాయి. స్థానికంగా ఉన్నటువంటి గృహ నివాసస్థులు కూడా ఈ చేపల మార్కెట్ వద్ద అర్ధాంతరంగా ఆగిపోయిన కుళ్ళిపోయినటువంటి చాపలను అలాగే బుట్టలో వదిలేసి వెళ్లిపోవడం వలన దుర్గంధం గా అవి మురికి వాసన వస్తోంది దీనివలన అనేకమంది ఇబ్బందులు అక్కడ నివాదస్తులు నివాసాలు చేయలేక పోతున్నారు. అంతే కాక చాపల వ్యాపారం చేస్తున్నటువంటి వ్యాపారస్తులు వారి మంచి చేపలను మాత్రం విక్రయించి చెడిపోయినటువంటి చేపలను దూరంగా తీసిపోయి పార వేయకుండా అక్కడనే వేసి పెట్టడం వలన అవి మురిగి చెత్త చెదారంగా మారి వచ్చే పోయేటువంటి మార్గంలో దుర్గ దుర్గంధభరిత మైనటువంటి వాసన వస్తుంది దీనివల్ల వచ్చే పోయేవాళ్లు ముక్కులు మూసుకుని పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది కనుక సంబందిత అధికారులు స్పందించి రాయల్ సినిమాహాల్ వద్ద కల చాపల మార్కెట్ వద్ద శుభ్రంగా ఉంచాలని కోరుకుంటున్నారు.

## ఉపాధి పనులలో అవకతవకలు లేకుండా చూడాలి

ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 21)

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు లేకుండా చూడాలని జిల్లా ఉపాధి హామీ అధికారులకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచించారు. సోమవారం పంచాయతీరాజ్ అతిథి గృహంలో జిల్లా ఉపాధి హామీ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు చేశారు. పని అడిగిన ప్రతికూలికి పని కల్పించాలని పని లేదు అంటూ ఎవరు అనకూడదని ఆయన అన్నారు. గ్రామాల్లో మరియు పట్టణాల్లో పచ్చదనం పెంపొందించడానికి విరివిగా చెట్లు నాటాలని, ఉపాధి పనులు కేటాయింపులను నిర్వహణలోనూ అక్రమాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఉపాధి పనుల వల్ల కూలీలతో పాటు ఆ పని ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు.

# పేదలకు నిలువ నీడ లేకుండా చేస్తున్నారు



**నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్,**
**ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి**
**ఇసుక అమ్మకానికి అడ్డంగా పేదల ఇల్లు ఉన్నాయని**
**నెల్లూరు 48వ డివిజన్ పొర్లు కట్ట వద్ద టిడిపి నేతలు దౌర్జన్యంగా**
**ఇల్లు ఖాళీ చేయించడాన్ని అడ్డుకున్న పర్వతరెడ్డి**
**బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 21)**

నెల్లూరు 48వ డివిజన్ పొర్లు కట్ట వద్ద పేదల నివాసాలను తెలుగుదేశం పార్టీ నేతలు దౌర్జన్యంగా ఖాళీ చేయిస్తున్న విషయాన్ని తెలుసుకొని.. స్థానిక వైసీపీ నేత సిద్ధిక్ ,నగర వైస్సార్సీపీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. .అక్కడి చేరుకొని.. బాధితులపై అధికార పార్టీ నేతలు చేస్తున్న ఆగడాలను.. ఖండించారు.పేదలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దాని కంటే ఎక్కువ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి.. ఈరోజు పేద ప్రజలకు నిలువ నీడ లేకుండా చేస్తున్నారన్నారు.పొర్లు కట్ట ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా పేదలు నివాసాలు ఏర్పరచుకొని.. కూలి నాలి చేసుకొని బతుకుతున్నారని.. అలాంటి వారిపై అర్ధరాత్రి వేళ దౌర్జన్యం చేసి ఇల్లు కూల గొట్టాలనుకోవడం దారుణమన్నారు. అర్ధాంతరంగా పేదల ఇళ్లను తొలగించి వారిని ఇక్కడి నుంచి వెళ్లిపోవాలంటే వాళ్ళు ఎక్కడకి పోతారన్నారు.వ్యక్తిగత సంపాదన కోసం ఇసుక తరలించేందుకు నది కట్టను సైతం తొలగించి రోడ్డు వేసేందుకు పేదల ఇళ్లను తొలగించడం ఏమిటని ప్రశ్నించారు.నది కట్టను తొలగించడం



వలన వరదలు వచ్చినప్పుడు ఆ ప్రాంతం అంతా ఇటీవల విజయవాడ తరహాలో పూర్తిగా ముంపునకు గురి అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.ఇప్పటికైనా అధికార పార్టీ నేతలు, నది కట్ట తొలగించడం మరియు ఇళ్ల తొలగింపు .. పనులకు స్వస్తి పలకాలని కోరారు. లేదంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ఉద్యమిస్తుందని



హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, కార్పొరేటర్లు ఊటుకూరు నాగార్జున, వేలూరు మహేష్, నీలి రాఘవరావు, వైసిపి నాయకులు నేతాజీ, సుబ్బారెడ్డి, ప్రభాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 21)**

పామూరు మండలం పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ బీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల పిల్లలతో కలిసి పోలీస్ సంస్కరణ ఉత్సవం 2024 నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పామూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించి మమ్మీ డాడీ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేకునాంబాదులో దాసరి శ్రీనివాసులు, సుప్రజ వివాహానికి హాజరైన అలీనగరం హైస్కూల్ హెచ్ఎం దాసరి గురుస్వామి





**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, అక్టోబర్ 21)**

మండలంలోని నేకునాంబాద్ గ్రామంలో జరిగిన దాసరి శ్రీనివాసులు,సుప్రజ వివాహానికి కొమరోలు మండలం అల్లినగరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. దాసరి గురుస్వామితో పాటు గాండ్ల సంక్షేమ సంఘం పొదిలి యూనిట్ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు,రిటైర్డ్ ఎంఈఓ బట్టు రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వరి కుంట్ల వెంకటేశ్వర్లు, పొదిలి యూనిట్ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసులు వరికుంట్ల వెంకటేశ్వర్లు(టిడిపి) రావిపాడు మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు మద్దుకూరి కోటయ్య, ప్రకాశం జిల్లా యూత్ కన్వీనర్ బోయిల్ల రోషన్ బాబు,ఏజిటియుపిఎస్ ఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సురేష్, బట్టు పిచ్చయ్య దాసరి దిలీప్ కుమార్,వరికుంట్ల చిన్న కోటేశ్వరరావు,చిట్టెం శెట్టి శివ వర ప్రసాదు(అసిస్టెంట్ కమాండెంట్) వరికుంట్ల వెంకటసుబ్బయ్య నేకునాంబాద్ గ్రామ సివిని బ్రదర్స్, దాసరి బ్రదర్స్, బత్తిని బ్రదర్స్, సహచర సాఫ్ట్ వేర్ బ్రదర్స్, గ్రామస్తులు, బంధుమిత్రులు హాజరై వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ వివాహా మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన బంధుమిత్రులకు వధూవరుల తల్లిదండ్రులు దాసరి భగవంతయ్య, ఈశ్వరమ్మ, కోటి, నాగలక్ష్మి, అభినందనలు తెలిపారు.

## పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ





**(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 21)**

కంభం పట్టణంలో పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో కంభం సర్కిల్ పరిధిలోని పోలీసులు సిబ్బందితో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీసుల త్యాగ ఫలాలని గుర్తు చేసుకుంటూ వారికి నివాళులు అర్పిస్తూ ర్యాలీ నిర్వహించినట్లు సీఐ మల్లికార్జున తెలిపారు.ఈ కార్యక్రమంలో , ఎస్సైలు, ప్రభుత్వ, పాఠశాల విద్యార్థులు, ఎన్ సీసీ విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి

### విసిఇ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రసన్నరావు

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 21)**



పేద, మధ్యతరగతి వారి అభివృద్ధి కోసం, వారికి తమ వంతు సహాయ సహకారాలందించేందుకు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా, హైదరాబాద్‌లో 1961లో వాసవి క్లబ్ సేవా సంస్థను స్థాపించటం జరిగిందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సగ్గుల ప్రసన్న రావు అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక వైభవ రెసిడెన్సిలో మేడం రికాన్ వైభవం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రీజియన్ చైర్మన్-5 మేడం నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. ప్రసన్నరావు మాట్లాడుతూ వాసవి క్లబ్ 11 మందితో ప్రారంభించి, నేడు వేలాది క్లబ్ తో లక్షలాది మంది సభ్యులతో 100 కోట్లకు పైగా నగదుతో తమ సేవలను అందిస్తుందన్నారు. వాసవి క్లబ్ డిస్టిక్ 204ఎ గవర్నర్ కె శివ సుబ్రహ్మణ్యం, క్యాబిన్ సెక్రెటరీ నాగమల్లేశ్వరరావు, వైస్ గవర్నర్ సూరే వెంకట కోటిలింగం, వెంకటప్పారావు, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ అనిత వెంకటప్రసాద్, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ వెలుగూరి వెంకటేశ్వర్లు, మునగాల చిరంజీవి, బవిరిశెట్టి రామారావు మాట్లాడుతూ కేవలం ఒకే సామాజిక వర్గానికి ఆర్యవైశ్యులందరూ ఏకమై ఏకంగా 100 కోట్ల పై చిలుకు డబ్బులతో కుల, మత రహితంగా పేద వర్గాలందరికీ సేవలందిస్తున్న గొప్ప సంస్థ వాసవి క్లబ్ అన్నారు. ఆర్యవైశ్యులందరూ ఐకమత్యంగా ఉండి వాసవి క్లబ్ లో చేరి తమ వంతు సహాయ సహకారాలందించాలన్నారు. వాసవి అమ్మవారి ఆశీస్సులతో పేద, మధ్య తరగతి వారందరికీ తమ వంతు సహాయ సహకారాలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తిని దుశ్శాలువాతో సత్కరించి, ఆర్యవైశ్యులందరూ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, కపలవాయి ప్రసాదరావు, సెక్రెటరీ పందిరి నరసింహారావు, చుండూరు సత్యనారాయణ, బచ్చు రాజ్ కుమార్, తీరివీధి వెంకట నాగేశ్వరావు, మేడా వెంకటలక్ష్మి, కారంపూడి, దాచేపల్లి, తంగెడ, దుర్గి క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏబి ఆర్ఎస్ఎం విభాగాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 21)**

అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘం (ఏబిఆర్ఎస్ఎం ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ప్రతినిధుల సభ ఒంగోలులోని క్యూ ఐ ఎస్ విద్యాసంస్థలలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ లోని విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు మరియు ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న ఏ బి ఆర్ ఎస్ ఎం ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో అధ్యాపకులు ఎదుర్కొంటున్నటువంటి వివిధ సమస్యల గురించి చర్చించి తీర్మానాలను ఆమోదించడం జరిగింది. అదేవిధంగా ఈ సమావేశంలో ఏ బి ఆర్ ఎస్ ఎం డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షులుగా డాక్టర్ డి ఎస్ వి ఎస్ బాలసుబ్రహ్మణ్యం , ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కాశి బాబు, ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షులుగా ప్రొఫెసర్ సి శశిధర్ , ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ప్రొఫెసర్ ముప్పాళ్ళ లక్ష్మణరావు మరియు ఇంటర్మీడియట్ కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షులుగా బీ శరత్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎంవీ నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పేర్కొన్నారు. ప్రొఫెసర్ వైవీ రామిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి రంగనాథ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏబిఆర్ఎస్ఎం పాలొన్నారు.

## బద్ధిపూడి సర్పంచ్ కునంనేని అనిల్‌రెడ్డి

**అకాల మరణం అత్యంత బాధాకరం**
**మాజీ ఐఎఎస్ అధికారి, లిబరేషన్ కాంగ్రెస్‌పార్టీ అధినేత**
**జి ఎస్ఆర్‌కేఆర్ విజయ్ కుమార్**



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 21)**

ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్ష పూర్తి స్థాయిలో నెరవేర కుండానే బద్ధిపూడి సర్పంచ్ కునంనేని అనిల్ రెడ్డి అకాల మరణం అత్యంత బాధాకరం అని మాజీ ఐఎఎస్ అధికారి, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధినేత జిఎస్ఆర్‌కేఆర్ విజయ్ కుమార్ అన్నారు. అకాల మృతి చెందిన అనిల్‌రెడ్డి భౌతిక కాయానికి ఆయన నివాళి అర్పించారు. బద్ధిపూడి సర్పంచ్‌గా ప్రజలకి అనేక సేవలు అందించారని ఆయన అనిల్ రెడ్డి సేవలని కొనియాడారు. అనిల్ రెడ్డి సోదరులు పారిశ్రామిక వేత్త రాఘవ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యుల ను విజయ్ కుమార్ పరామర్శించారు. అనిల్ రెడ్డి కుటుంబం తో సుదీర్ఘ పరిచయం వుందని, అనిల్ రెడ్డి రాజకీయ ఆకాంక్షలను కుటుంబ సభ్యులు నెరవేర్చాలని ఆయన అభిలషించారు. విజయ్ కుమార్ వెంట నివాళి అర్పించిన వారిలో మాజీ సర్పంచ్ తాటితోటి రాఘవ, ఎల్‌సీపీ నాయకులు విజయేంద్ర బహుజన, ఉద్యోగ సంఘ నాయకులు సుధీర్, తదితరులు ఉన్నారు.

## నారాయణస్వామి దేవస్థానం ఆదాయం

### వివరాలు తెలిపిన కార్య నిర్వహణ అధికారి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 21)**

చంద్రశేఖరపురం మండలం కోయి ౹లంపాడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ నారాయణ స్వామి దేవస్థానం ఆలయం ఆదివారం ఆదాయం1,01,524 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. టికెట్లు అమ్మకం ద్వారా రూ 41,800 లడ్డు ప్రసాదం రూ 22,760 అన్నదానం విరాళాల ద్వారా రూ 25,948 ఇతర విరాళాల ద్వారా11,016 వచ్చినట్లు పేర్కొన్నారు.

ఫొటో నెం. 48, 49

మహిళలు వ్యాపార రంగంలో ఎదగాలి

కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 21)

మహిళలు స్వశక్తితో వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం పులివెంకటరెడ్డి పార్క్ వద్ద మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహిళలు వారు ఇళ్ళ వద్ద తయారు చేసిన ఉత్పత్తులను నాణ్యమైన ఉత్పత్తులను అమ్మడమే కాకుండా చాలా తక్కువ ధరకు అమ్మకాలు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ మహిళల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను మరియు వస్తువులను కొనుగోలు చేయడం వలన వారిని ప్రోత్సహించిన వారు అవుతారన్నారు. వీరు తయారు చేసిన ఉత్పత్తులను అన్లైలో ఓఎన్‌డీసీద్వారా కూడా అందించడం జరుగుతుందన్నారు.ప్రతి నెల ఈ అర్బన్ మార్కెట్లు నిర్వహించడం ద్వారా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ రమణమ్మ ,సీఎల్ ఆర్ పి దీప్తి ,తమ్మనేని శ్రీనివాసుల రెడ్డి టిడిపి నాయకులు అర్బీలు తదితరులు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## అండర్ 17 జిల్లా స్థాయి వాలీబాల్ విభాగానికి పెద పట్టపాలెం విద్యార్థి ఎంపిక




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 21)**
త్రోవగుంటలో అక్టోబర్ 19 ప్రకాశం జిల్లా స్థాయిలో అండర్ 17 వాలీబాల్ విభాగంలో ఉలవపాడు మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ పెదపట్టపాలెం విద్యార్థిని తూపిలి ఆనంది, అంతర్ జిల్లా స్థాయికి ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఎస్కె సలీం భాషా, పిడి దాసరి బాలయ్య, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు చిన్నతనం నుండే మంచి సేవా గుణం కలిగి ఉండాలి






**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 21)**
విద్యార్థులు చిన్నతనం నుండే మంచి సేవా గుణం కలిగి ఉండాలని మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ జిల్లా కన్వీనర్, రిటైర్డ్ ఎం ఈఓ కే యల్లమందారెడ్డి అన్నారు. సోమవారం పొదిలి పట్టణంలోని శ్రీ వీరిశెట్టి జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియేట్ విద్యార్థులకు మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం-నైతిక విలువలు అంశం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ పొదిలి డైరెక్టర్, అధ్యాపకురాలు వై కిరణ్మయి, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జైలును సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఏ భారతి






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 21)**
క్షణికావేశంలో తప్పులు చేయటం వల్ల తమ యొక్క విలువైన జీవితంతో పాటు తన మీద ఆధారపడిన కుటుంబ సభ్యులు సైతం ఎంతో ఇబ్బందులు పడతారని సమాజంలో వివక్ష కు గురవుతారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఏ. భారతి అన్నారు. సోమవారం ఒంగోలు పట్టణంలోని డిస్టిక్ జైలును న్యాయమూర్తి సందర్శించి అక్కడ ఖైదీలకు అందుతున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఖైదీలకు అందుతున్న సదుపాయాలు వారికి చట్ట ప్రకారం అందవలసిన అన్ని సదుపాయాలను పరిశీలించి ఖైదీలతో మాట్లాడుతూ న్యాయవాది నియమించుకోలేని ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ సిస్టం ద్వారా ఉచితంగా న్యాయవాది నియమించడం జరుగుతుందని ఈ అవకాశం ఉన్న ప్రతి ఒక్క ఖైదీ వినియోగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. శ్యాంబాబు, జైలు అధికారులు వి రమేష్, ఎం శ్రీనివాసరావు, జైలు వైద్యులు బ్రహ్మ తేజ , జైలు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాయపట్నంలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 21)**
మండల పరిధిలోని రామాయపట్నం సిఎస్ పిఎస్ సిఐ జి శివన్నారాయణ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, పాఠశాలల పిల్లలతో కలిసి పోలీసు సంస్మరణ దినోత్సవం-2024 నిర్వహించారు. ఈ సందర్భంగా రామాయపట్నం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామాయపట్నం ఎస్ఐఎస్ షేక్ షరీఫ్ మరియు పి ఈశ్వరయ్య, స్టాఫ్ పాల్గొన్నారు.



# రబి వేరుశనగ పంటలో సామూహిక ప్రధమశ్రేణి ప్రదర్శనా క్షేత్రాల అమలు






**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 21)**
కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి ప్రసాద్ బాబు, ఉలవపాడు మండల వ్యవసాయ అధికారిని తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో మండలంలోని టెంకాయచెట్లపాలెం, బట్టిసోమయ్య పాలెం గ్రామాలలో వేరుశనగలో సామూహిక ప్రధమశ్రేణి ప్రదర్శన క్షేత్రాలను అమలు పరచడం జరిగింది. మనదేశం ఇంకా కూడా నూనెలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటూ ఉందని స్వయం సమృద్ధి సాధించాడానికి జాతీయ ఆహార భద్రతా మిషన్‌లో భాగంగా వేరుశనగలో ఖర్చు తగ్గించి అధిక దిగుబడి సాధించడానికి సమగ్ర పోషకాల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ ద్వారా చీడపీడల యాజమాన్యం, నేలద్వారా సంక్రమించే మొదలుకుళ్ళు, వేరుకుళ్ళు, ఎండుతెగులు, నులిపురుగుల యాజమాన్యం, సహజ నూనెల తయారీ వంటి అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అలాగే విత్తనశుద్ధి, జీవన ఎరువులు, జీవ శిలీంద్ర నాశినుల వాడకం పై ,అగ్నస్త్రం తయారీ పై విధాన ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. రైతులకు ఈ పథకం క్రింద పచ్చిరొట్ట విత్తనాలైన జనుము విత్తనాలను, జీవన ఎరువులను అందివ్వడం జరిగింది. నులిపురుగు సమస్య నివారణకు రైతులు అంతర పంటగా బంతిని నాటుకొని, ఎకరాకు 200 కిలోల వేపచక్క, 2 లీటర్ల పీసిలోమిసిస్ అనే జీవపురుగు నాశిని 100 కిలోల పేడ ఎరువులో కలిపి ఆఖరు దుక్కిలో చాలుకోవాలని తెలిపారు. అలాగే శిలీంద్రం ద్వారా ఆశించి నష్ట పరిచే ఎండుతెగులు, మొదలుకుళ్ళు, కాండంకుళ్ళు, వేరుకుళ్ళు తెగుళ్లు రాకుండా ట్రైకోడర్మా విరిడే, సూడోమోనాస్ వంటి జీవశిలీంద్ర నాశినులను 2 కిలోల చొప్పున 100 కిలోల మగ్గిన పేడఎరువు మరియు 20 కిలోల వేపచక్క కలిపి నీడలో 15 రోజులు మగ్గబెట్టి తేమ ఉన్నప్పుడు ఒక ఎకరా పొలంలో చల్లుకోవాలని సూచించారు. చివరగా రైతు శాస్త్రవేత్తల ముఖాముఖీ ద్వారా వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ జ్యోతి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు వంశీ ప్రకృతి వ్యవసాయ శిక్షకులు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి

### ఫీజుల విషయంలో వున్న గొందరగోళం పై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన వివరణ ఇవ్వాలి

### ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 21)**
పెండింగ్ లో ఉన్న ఫీజులను విడుదల చేయాలని కోరుతూ ఒంగోలులోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయం నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా వ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్,ఇతర కోర్సులు చదువుతున్న 47423 మంది విద్యార్థులకు 2023-24 సంవత్సరానికి సంబంధించి ఒక క్వార్టర్ మాత్రమే విడుదల చేసారు మిగతా 3క్వార్టర్లు విడుదల కాలేదన్నారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా గత ఏడాదికి సంబంధించి 1,093,289,253 (109 కోట్ల 32లక్షల 89వేల 253రూపాయలు) పెండింగ్ లో వున్నాయి. 2024-25 విద్యాసంవత్సరానికి 3వ క్వార్టర్ గడుస్తున్నా నేటికీ విడుదల కాలేదన్నారు. గత ఏడాది ఈఏడాది కలిపి సుమారు 218కోట్లు పెండింగ్ ఉందన్నారు. ఇది కూడా ప్రభుత్వం ప్రకటించిన అర్హులకు సంబంధించినది మాత్రమే వివిధరకాల కారణాలతో అర్హత కోల్పోయిన వారు కాకుండాఈ భారం మొత్తం విద్యార్థులపై పడుతుందన్నారు. త్వరలో డిగ్రీ,ఇంజినీరింగ్,ఇతర సెమిస్టర్ పరీక్షలు జరగనున్నాయి పరీక్షలకు ముందుగానే విద్యార్థులు ఫీజు బకాయిలు కాలేజీకి చెల్లించాలని ఒత్తిడి ఉందన్నారు. ఒకవైపు పరీక్షలు ఒత్తిడి మరోవైపు ఫీజులు ఒత్తిడితో విద్యార్థులు సతమతం అవుతున్నారన్నారు. ఫీజుల విషయంలో గొందరగోళానికి తెరదించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం విద్యాదీవెన పథకం పేరుతో మొత్తం ఫీజును 4క్వార్టర్ లలో ఇవ్వాలని నిర్ణయించారన్నారు. ఫీజులు తల్లిదండ్రులఖాతాలో జమ చేసి తల్లిదండ్రులే కాలేజీలో నేరుగా కట్టేలా అమలు చేసింది. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈ పథకాన్ని తప్పుపట్టారు దీనివలన సకాలంలో ఫీజులు విడుదల చేయనప్పుడు ఆ భారం విద్యార్థులపై పడుతుందని, ఆంక్షలు పేరుతో కోతలు విధిస్తున్నారని, మేము అధికారంలోకి వస్తే పాత పద్ధతిలోనే రియంబర్స్మెంట్ పదకం పేరుతో ఫీజులను కాలేజీ ఖాతాల్లోనే జమచేసి విద్యార్థులకు ఫీజుల భారం లేకుండా చదువులు చెప్తామన్నారు. 2020-21 నాటి పీజీ కాలేజీల బకాయిలు కూడా నేటికీ కొనసాగుతున్నాయి. జీఓ నెంబర్ 77 రద్దు చేసి పీజీకి రియంబర్స్మెంట్ కల్పించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు ముగిసిన సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన హామీని అమలు చేసి మంచి ప్రభుత్వం అనిపించుకోవాలని, రియంబర్స్మెంట్ విద్యార్థుల తల్లుల ఖాతాలో వేస్తారా...కాలేజీ యాజమాన్యం ఖాతాలో వేస్తారా అనే విషయం పై స్పష్టత ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన ఫీజులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్యపై పోరాటాలు నిర్వహిస్తామని తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరాస్వామి, నగర కమిటీ సభ్యులు విజయ్,దేవ,కార్తీక్ పాల్గొన్నారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో మంగళంపాడులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, అక్టోబర్ 21)**
స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో సోమవారం పేర్నాడు పిహెచ్ సి పరిధిలోని మంగళంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ ఎస్.రమణయ్య తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. ఇందులో భాగంగా మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ క్యాంపునకు విశేషంగా ప్రజలు విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.కాగా, పేర్నాడు పిహెచ్ సి పరిధిలో అక్టోబర్ 23న కోటపోలూరు-1, అక్టోబర్ 25న మంగానెల్లూరు, అక్టోబరు 28న కోటపోలూరు-2లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ జరుగనుంది. ఈ కార్యక్రమంలో స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.హరిత, సర్పంచ్ రుక్మిణి, సచివాలయ కార్యదర్శులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు సతీష్, కృష్ణయ్య, సూపర్వైజర్ కృష్ణకుమారి, పిహెచ్ ఎన్ నాగమణి, ఎంల్ హెచ్ పి ఎన్.సుమన, ఏఎన్ఎం కె.సునీత, నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.





## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేని కలిసిన డిప్యూటీ తహశీల్దార్



**(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 21)**
గిద్దలూరు నూతన డిప్యూటీ తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అత్తార్ నాయబ్ హుస్సేన్ సోమవారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సత్కరించారు. అర్ధవీడు మండల రెవిన్యూ కార్యాలయంలో ఆర్ఎస్ డిటీగా పని చేసి ప్రస్తుతం సాధారణ బదిలీలో భాగంగా గిద్దలూరు రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ తహశీల్దార్ నాయబ్ హుస్సేన్ మాట్లాడుతూ. ఎల్లవేళలా ప్రజల సమస్యలు తెలుసుకుని తీర్చడమే తమ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం నాయకులు, కంభం తెలుగుదేశం పార్టీ నాయకుడు దాదా తదితరులు పాల్గొన్నారు.

# వేపినాపి గ్రామంలో పాపకన్ను రాజశేఖర్‌రెడ్డి అంత్యక్రియలు

### అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, తిరుపతి అధ్యక్షులు రామ్ కుమార్‌రెడ్డి, ప్రముఖులు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 21)**
రాపూరు మండలంలోని వేపినాపి గ్రామంలో జరిగిన పాపకన్ను రాజశేఖర్ రెడ్డి అంత్యక్రియల్లో నెల్లూరు, తిరుపతి జిల్లాలకు చెందిన నాయకులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, భూమన కరుణాకర్‌రెడ్డి, నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, అభినయరెడ్డి, తదితరులు హాజరయ్యారు. రాజశేఖర్‌రెడ్డి మృతి బాధాకరమని వారు నివాళులు అర్పించారు.





